


నిష్పక్షపాత ప్రయత్నం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY





శనివారం 03-10-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 167 రూ॥ 6.00





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888









ప్రభుత్వానికి 1200 కోట్ల నష్టం..
బడా మిల్లర్లకు 600 కోట్ల లాభం!
సన్నవడ్లు తీసుకున్నారు..దొడ్డు(కామన్) బియ్యం పెడుతున్నారు



ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive



## కన్నం చిన్నది..దోపిడీ పెద్దది? ఎపిసోడ్-2

# సన్న బియ్యం పథకానికి మిల్లర్లు సున్నం!?



ప్రభుత్వ పథకానికే గండి కొట్టే కుట్ర కోణం!

మిల్లర్ల అతి తెలివి తట్టుకోలేకపోతున్న ప్రభుత్వం.

## సన్న బియ్యం ప్రభుత్వానికి పెట్టే చోట దొడ్డు బియ్యం తెరమీదకి ఎందుకు వచ్చింది?

ప్రభుత్వాన్ని నిండా ముంచేందుకు ప్రయత్నం!

మిల్లర్ల దోపిడీ అంచనా వేయలేక పోతున్న వైనం!

## 16 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం కథ ఏమిటి?

## 75లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ ఏమైంది?

- వ్యవస్థ కుప్ప కూలిపోతే మాకేంటి నష్టం..
- మిలర్లు లాభ పడ్డారా లేదా అనేదే ముఖ్యం!
- అన్యాయం కొనసాగిస్తూనే న్యాయం కోసం అంటూ మిలర్లు చేస్తున్న మోసం.
- ఊహలకందకుండ వందల కోట్లు దోచుకుంటున్న మిలర్ల దుర్మార్గం.

- రెండు నెలల క్రితం తమ వద్ద 75లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వుందన్నారు.
- ప్రభుత్వానికి ఇవ్వడానికి సిద్దంగా ఉన్నామని చెప్పారు.
- ఆ ధాన్యం ఎటుపోయింది?
- అధికారులు మర్చిపోయారా! మిల్లర్లు అమ్ముకున్నారా!!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

- ఎప్పుడు లేని విదంగా మిలర్లు కల్లాల నుంచి పచ్చి ధాన్యం ఎందుకు కొంటున్నారు!
- కోతకు రాక ముందే రైతులకు డబ్బులు ఎందుకు చెల్లిస్తున్నారు?
- ఈ పదేళ్లలో ఏనాడైనా మిలర్లు నేరుగా కొన్న దాఖలాలున్నాయా?
- మార్కెట్ లో సన్న బియ్యం ధరలు అమాంతం పెరిగిపోయాయి!
- ఇప్పటికే మిలర్ల వద్ద పెద్ద ఎత్తున సన్న ధాన్యం వుంది.
- దానికి తోడు ప్రభుత్వంతో పని లేకుండా సన్న ధాన్యం కొంటున్నారు.

- సన్న బియ్యం పథకానికి మిలర్లే నేరుగా బియ్యం అమ్ముకునే దశకు చేరుకున్నారు.
- సన్న బియ్యం పథకం మిలర్లు తమకు అనుకూలంగా మల్చుకున్నారు!
- భవిష్యత్తులో పథకం కొనసాగాలంటే ప్రభుత్వం మిలర్ల ముందు సాగిల పడాలి!
- పథకం ఆగిపోతే ప్రభుత్వం ప్రతిపక్షాల ముందు దోషి కావాలి?
- ముందు నుంచి మిలర్లు ఒక పథకం ప్రకారం దోచుకుంటూ వస్తున్నారు!
- దానిని అంచనా వేయడం లో అధికారులు ఫెయిల్ అయ్యారు.
- పైగా లంచాల కోసం అధికారులు వ్యవస్థ ను ఫణంగా పెట్టారు.

12లో




"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ, నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ, నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY



శనివారం 03-10-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 167 రూ॥ 6.00




- గేటెడ్ కమ్యూనిటీల మాయాజాలం
- ఆకాశహర్మ్యాలా? అనారోగ్య నిలయాలా?
- చుక్కలను తాకుతున్న మేడలు
- పాతాళానికి పడిపోతున్న బతుకులు
- పచ్చదనం వెనుక విషం
- రీసైకిల్ నీటితో పొంచివున్న ముప్పు!
- చెరువులను మింగేస్తున్న ఎస్టీపీలు
- నిశ్శబ్దంగా పర్యావరణ విధ్వంసం
- కాలుష్య కారకాలపై సర్కార్ ఉక్కుపాదం!
- ఆరోగ్య దీవులు'గా మారుద్దామా.. 'అనారోగ్య నిలయాలు'గా వదిలేద్దామా?









చీఫ్ ఎడిటర్

కట్టా రాఘవేందర్ రావ్

9063524136, 9908658888


# అనారోగ్య నిలయాలు.. ఆకాశ హర్మ్యాలు?

## కాంక్రీట్ జంగిల్ మధ్య పర్యావరణం విలవిల

**హైదరాబాద్, నేటిధాత్రి:**
నేడు నగరాల్లో గేటెడ్ కమ్యూనిటీ సంస్కృతి శరవేగంగా విస్తరిస్తోంది. పక్షులు ఎగరాల్సిన ఆకా శాన్ని ఆకాశహర్మ్యాలు ఆక్రమిస్తుంటే, మేఘాలుండాల్సిన చోట కాంక్రీట్ మేడలు వెలుస్తున్నాయి. ఆధునికతకు, విలాసవంతమైన జీవనానికి ప్రతీకలుగా భావిస్తున్న ఈ గేటెడ్ కమ్యూనిటీలు క్ర మంగా పర్యావరణ విధ్వంసానికి, మానవ అనారోగ్యానికి కేంద్రాలుగా మారుతున్నాయనేది నగ్నసత్యం. సాధారణంగా ఒక సగటు గ్రామం సుమారు 4,500 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉంటుంది. అక్కడ ప్రజలు ప్రకృతితో మమేకమై స్వేచ్ఛగా జీవిస్తారు. కానీ నేటి పట్టణీకరణలో అదే గ్రామం పీపుల్ కౌంట్ (జనాభా) కేవలం 5 ఎకరాల లోపు నిర్మించే హైరైజ్ అపార్ట్‌మెంట్ కాం ప్లెక్స్‌లలో కిక్కిరిసి జీవిస్తోంది. తక్కువ స్థలంలో వేలాది మంది నివసించడం వల్ల ఆ ప్రాంతం లో భూగర్భ జలాలు హరించుకుపోతున్నాయి. ఒకే చోట టన్నుల కొద్దీ తడి, పొడి చెత్త పేరుకుపోవడం వల్ల స్థానిక పర్యావరణ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటోంది. గేటెడ్ కమ్యూనిటీల్లో పర్యావరణ అనుకూలం అని చెప్పుకోవడానికి మురుగునీటి శుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. కానీ, వాస్తవం దానికి భిన్నంగా ఉంది. అనేక కమ్యూనిటీల్లో నిర్వహణ లోపాల వల్ల నీరు పూర్తిగా రీ సైకిల్ కావడం లేదు. రసాయనాలు, హానికర బ్యాక్టీరియా అలాగే ఉండిపోతున్నాయి. ఈ సగం శుద్ధి చేసిన నీటినే అపార్ట్‌మెంట్ ఆవరణలోని లాన్‌లు, మొక్కలకు పడుతున్నారు. ఇది ఎండకుఆవిరై గాలిలో దుర్వాసనతో పాటు హానికరమైన ఏరోసోల్స్ వ్యాపింపజేస్తోంది. ఈ ఆవరణల్లో ఆడుకునే చిన్న పిల్లలు, వాకింగ్ చేసే పెద్దలు త్వరగా శ్వాసకోశ వ్యాధులు, చర్మ సమస్యలు, గ్యా స్ట్రో ఎంటరైటిస్ బారిన పడుతున్నారు. ఒకప్పుడు గేటెడ్ కమ్యూనిటీ అంటే క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, సూపర్ మార్కెట్ మాత్రమే ఉండేవి. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టలలోనే రెండు, మూడు అంతస్తుల్లో ఆసుపత్రులు లేదా మల్టీ-స్పెషాలిటీ క్లినిక్‌లు నిర్మించే సంస్కృతి పెరుగుతోంది. ఇది కేవలం అదనపు సదుపాయం కాదు, అక్కడ నివసించే వారి అనారోగ్య అవసరాలను పెట్టుబడిగా మార్చుకునే వ్యాపార వ్యూహం. అధిక జనసాంద్రత, కలుషితగాలి, రీసైకిల్ నీటి వల్ల వచ్చే రోగాలకు అక్కడికక్కడే 'చికిత్స' అందించే దుస్థితికి ఈ భవనాలు వేదికవుతున్నాయి.

### భూమిపై పెరుగుతున్న ఒత్తిడి

గ్రామీణ, సెమీఅర్బన్ ప్రాంతాల్లో సగటున 4500 ఎకరాల్లో నివసించే ప్రజలు కేవలం ఐదెకరాలలోపు విస్తీర్ణంలో నిర్మించే గేటెడ్? కమ్యూనిటీల్లో నివసిస్తున్నారు. దీనివల్ల భూమిపై వత్తిడి విపరీతంగా పెరుగుతోంది. మరి గ్రామీణ ప్రాంతాల్లో గాలి నాణ్యత 30u60 మధ్యలో వుండగా, ఈ గేటెడ్ కమ్యూనిటీల్లో 120u180 (అనారోగ్యకరం) వరకు వుంటోంది. గాలినాణ్యత పడిపోవడంతో గేటెడ్ కమ్యూనిటీల్లో ఆస్తమా తదితర శ్వాసకోశ వ్యాధులు వేగంగా విస్తరిస్తున్నాయి. గ్రామాల్లో వ్యర్థాలు క్రమంగా ప్రకృతిలో కలిసిపోతాయి. అదే గేటెడ్ కమ్యూనిటీల్లో రోజుకు సగటున 2నుంచి 5టన్నుల వరకు వ్యర్థాలు, బ్యాక్టీరియా, వైరస్‌లకు ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయి. గ్రామాల్లో నీటివినియోగం పరిమితంగా వుండటంవల్ల సహజంగానే పునరుద్ధరణ జరుగు తుంది. ఇదే గేటెడ్ కమ్యూనిటీల్లో రోజుకు లక్షల లీటర్ల భూగర్భ జలాలను తోడేస్తుండటంతో భూగర్భజల నీటిమట్టం వేగంగా పడిపోతున్నది. ఆకాశాన్ని తాకే మేడలు అంతస్తుల పరంగా మన ఎదుగుదలను చూపించవచ్చు. కానీ, అవి మన ఆరోగ్యాన్ని, ప్రకృతి సమతుల్యతను పాతాళానికి తొక్కుతున్నాయి. సరిగ్గా రీసైకిల్ కాని నీరు, కాంక్రీట్ జంగిల్స్ ఇచ్చే ఒత్తిడి మనుషులను రోగులుగా మారుస్తున్నాయి. ఇప్పటికైనా బిల్డర్లు, ప్రభుత్వాలు కేవలం లాభాల కోసమే కాకుండా, నిజమైన పర్యావరణ సమతుల్యత మరియు సరైన వ్యర్థాల నిర్వహణ వైపు అడుగులు వేయకపోతే, ఈ ఆకాశహర్మ్యాలు భవిష్యత్తులో "అనారోగ్య దీవులు"గా మిగిలిపోవడం ఖాయం.

హైదరాబాద్ ఐటీ కారిడార్ (గచ్చిబౌలి, హైటెక్ సిటీ, కొండాపూర్, మణికొండ, తెల్లాపూర్, కోకాపేట) పరిధిలోని గేటెడ్ కమ్యూనిటీలలో ప్రస్తుతం మారుతున్న పరిస్థితులు, పర్యావరణ మరియుఆరోగ్య సవాళ్లకు సంబంధించిన నిర్దిష్ట వాస్తవ గణాంకాలు మరియు పరిశోధన వివరాలు అం దుబాటులో వున్నాయి. ఐఐటీ హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోని హైరైజ్ అపార్ట్‌మెంట్లలో అంతర్గత గాలి నాణ్యత పై ప్రత్యేక పరిశోధన చేపట్టింది. అపార్ట్‌మెంట్ల లోపల కార్బన్ డయాక్సైడ్ , విషపూరిత సూక్ష్మ ధూళి కణాలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయి. కోకాపేట, గచ్చిబౌలి పరిసరాల్లోని గేటెడ్ కమ్యూనిటీల ఇళ్లలో పి.ఎం. 2.5 సగటున52 $\mu g/m^3$, 10 స్థాయి116 $\mu g/m^3$
గా నమోదవుతోంది. ఇది అంతర్జాతీయ సురక్షిత ప్రమాణాల కంటే చాలా ఎక్కువ. కిటికీలు మూసి ఏసీలు వేసినా ఈ మైక్రో-డస్ట్ నుండి రక్షణ లభించడం లేదని ఈ అధ్యయనం తేల్చింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐయూఎం) మరియు జీహెచ్‌ఎంసీ పరిధిలో ప్రైవేట్ అపార్ట్‌మెంట్ల మురుగునీటి శుద్ధి ప్లాంట్లపై (ఎస్‌టీపీల)నిర్వహించిన ఆడిట్‌లోదిగ్భ్రాంతికర విషయాలు వెలుగుచూశాయి. ఆడిట్ చేసిన వాటిలో కేవలం 81% మాత్రమే ఏదో రకంగా పనిచేస్తుండగా, మిగిలినవి పూర్తిగా మూలనపడ్డాయి లేదా కేవలం బిల్డింగ్ పర్మిషన్ కోసం కాగితాలకే పరిమితమయ్యాయి. సరిగ్గా శుద్ధి చేయని నీటిని కమ్యూనిటీల లోపలే వదలడం వల్ల లేదా బయటి ఖాళీ స్థలాల్లోకి పంపడం వల్ల ఐటీ కారిడార్ వ్యాప్తంగా ప్రతిరోజూ లక్షలాది లీటర్ల క లుషిత నీరు భూమిలోకి చేరుతోంది. దీనివల్ల నల్లగండ్ల, మణికొండ వంటి ప్రాంతాల్లోని గేటెడ్ కమ్యూనిటీల అసోసియేషన్లకు జీహెచ్‌ఎంసీ గతంలో రూ.2 లక్షల వరకు జరిమానాలు కూడా విధించింది.

### భూగర్భజలాలను మింగేస్తున్న కాంక్రీట్ జంగిల్

భారీ ఆకాశహర్మ్యాల నిర్మాణం కోసం విపరీతంగా కాంక్రీట్ అడవులను సఅష్టించడం వల్ల ఐటీ బెల్ట్‌లో భూగర్భ జలాలు పాతాళానికి పడిపోయాయి. గచ్చిబౌలి, తెల్లాపూర్, కోకాపేట హైరైజ్ భవనాల పరిసరాల్లో భూగర్భ జలాల మట్టం ఏకంగా 15 నుండి 25 మీటర్ల (సుమారు 50 - 80 అడుగులు) లోతుకు పడిపోయింది.

ఫలితంగా బోర్ బావులు ఎండిపోయి, కొన్ని పెద్ద గేటెడ్ కమ్యూనిటీలు కేవలం ప్రత్యామ్నాయ నీటి సరఫరా మరియు ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ల కోసమే నెలకు ?10 లక్షల నుండి ?15 లక్షల వరకు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఐటీ కారిడార్‌కు ఆనుకుని ఉండే బాచుపల్లి, మియాపూర్, నిజాంపేట్, నల్లగండ్ల పరిధిలోని 30కి పైగా కాలనీలు మరియు గేటెడ్ కమ్యూనిటీల ప్రజలు నిరంతరం కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నారు. సమీపంలోని ఇండస్ట్రియల్ ఎఫెక్ట్ మరి యు అపార్ట్‌మెంట్ల లోపల సరిగ్గా మెయింటైన్ చేయని ఎస్టీపీ వాసనల వల్ల అర్ధరాత్రి వేళల్లో ఊపిరాడక చిన్న పిల్లలు, వఅద్ధులు ఆసుపత్రుల పాలవుతున్న సంఘటనలు ఇక్కడ నిరంతరం నివేదికవుతున్నాయి. అందుకే ఈ ప్రాంతాల్లో కొత్తగా నిర్మించే ప్రతి 10 పెద్ద గేటెడ్ కమ్యూనిటీ ప్రాజె క్టులలో 4 ప్రాజెక్టులు నేరుగా తమ బ్రోచర్లలోనే "ఇన్-హౌస్ హెల్త్‌కేర్ క్లినిక్/హాస్పిటల్" సౌకర్యాన్ని ప్రధాన ఆకర్షణగా చూపిస్తున్నాయి. ఐటీ కారిడార్ సమీపంలోని చెరువులు (ఉదాహరణకు దుర్గం చెరువు, ఖాజాగూడ చెరువు) చుట్టుపక్కల వెలిసిన హైరైజ్ బిల్డింగుల ఎస్టీపీ వ్యర్థాలు నేరు గా ఆ నీటి వనరుల్లో కలవడం వల్ల నగరంలోని ప్రధాన తాగునీటి మరియు పర్యావరణ వనరులు తీవ్రంగా కలుషితమవుతున్నాయని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్?జీటీ) కూడా ఆందోళన వ్యక్తం చేసింది.

గేటెడ్ కమ్యూనిటీల నిర్వాహకులు వ్యర్థాల శుద్ధి ప్రక్రియలో ఖర్చులను తగ్గించుకోవడానికి లేదా సాంకేతిక లోపాల వల్ల, పూర్తిస్థాయిలో శుద్ధి చేయని మురుగునీటిని అర్ధరాత్రి వేళల్లో రహస్యంగా సమీపంలోని నాలాలు, వర్షపు నీటి కాలువల ద్వారా పక్కనే ఉన్న చెరువుల్లోకి వదిలేస్తున్నారు. దీనివల్ల నీటి వనరులు క్రింది రూపాల్లో ఘోరంగా కలుషితమవుతున్నాయి. మురుగునీటిలో మానవ మలమూత్రాలు, డిటర్జెంట్లు (సబ్బులు, షాంపూలు) ఎక్కువగా ఉంటాయి. వీటిలో నైట్రోజన్ , ఫాస్ఫరస్ వంటి రసాయనాలు అధిక మోతాదులో ఉంటాయి. ఈ రసాయనాలు చెరువు నీటిలో కలవగానే, అవి నాచు మరియు గుర్రపుడెక్క మొక్కలకు అద్భుతమైన ఎరువుగా మా రుతాయి. ఫలితంగా, కేవలం కొన్ని నెలల్లోనే చెరువు మొత్తం పచ్చటి గుర్రపుడెక్క పొరతో నిండిపోతుంది. హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోని అనేక చెరువులు ఇలాగే అంతరించిపోతున్నాయి. చె రువుపై నాచు, గుర్రపుడెక్క దట్టంగా అల్లుకుపోవడం వల్ల సూర్యరశ్మి, గాలిలోని ఆక్సిజన్ నీటి లోపలికి వెళ్లవు. దీనికి తోడు, నీటిలోని మురుగు వ్యర్థాలను విచ్ఛిన్నం చేయడానికి బ్యాక్టీరియా నీటిలో కరిగి ఉన్న ఆక్సిజన్‌ను విపరీతంగా వాడేస్తుంది. నీటిలో ఆక్సిజన్ సున్నా స్థాయికి పడిపోవడంతో, చెరువులోని చేపలు, ఇతర నీటి జీవులు ఊపిరాడక వేల సంఖ్యలో చనిపోయి నీటిపై తేలుతాయి. శుద్ధి కాని ఎస్టీపీ నీటిలో ఇ-కోలి, ఫేకల్ కోలిఫామ్ వంటి ప్రమాదకర బ్యాక్టీరియా లు ఉంటాయి. ఈ నీరు చెరువుల్లో చేరడం వల్ల ఆ నీరంతా మురికిగా మారి, దోమలు, ఈగ లు విపరీతంగా పెరుగుతాయి. చుట్టుపక్కల నివసించే ప్రజలకు డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వచ్చే వ్యాధులతో పాటు, గాలి ద్వారా వ్యాపించే చర్మ వ్యాధులు, శ్వాసకోశ ఇబ్బం దులు ఎదురవుతాయి. చెరువు అనేది కేవలం పైకి కనిపించే నీటి వనరు మాత్రమే కాదు. అది భూమి లోపలి పొరల్లోకి నీటిని పంపే ఒక రీఛార్జ్ వ్యవస్థ. చెరువులోకి ఎస్టీపీ కెమికల్స్ చేరినప్పుడు, ఆ విషపూరిత నీరు క్రమంగా భూమిలోకి ఇంకిపోతుంది. దీనివల్ల ఆ చెరువు చుట్టుపక్కల 2 నుండి 3 కిలోమీటర్ల పరిధిలో ఉన్న బోర్‌బావుల నీరు కూడా కలుషితమై గట్టిదనం, లవణాలు, మరియు ఫ్లోరైడ్ రసాయనాలతో విషతుల్యంగా మారుతుంది. అపార్ట్‌మెంట్లలో వాడే రకరకాల క్లీనింగ్ లిక్విడ్స్, కాస్మెటిక్స్ వల్ల ఎస్టీపీ వ్యర్థాలలో కాడ్మియం, క్రోమియం, నికెల్ వంటి భారీ లోహాలు మరియు మైక్రోప్లాస్టిక్స్ ఉంటాయి. ఇవి చెరువుల్లోని శైవలాలు, చేపల శరీరాల్లోకి చేరుతాయి. ఆ చేపలను తినే మనుషులపై తీవ్ర ప్రభావం చూపిస్తూ, కాలేయ సమస్యలు మరియు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు కారణమవుతున్నాయి. ఒకప్పుడు పర్యాటక కేంద్రంగా విరాసిల్లిన ఈ చెరువు, చుట్టుపక్కల ఉన్న హైరైజ్ భవనాల ఎస్టీపీ ఉద్గారాలు, డ్రైనేజీ నీరు కలవడం వల్లే తీవ్ర దుర్వాసనతో, గుర్రపుడెక్కతో నిండిపోయింది. ఈ ప్రాంతాల్లోని గేటెడ్ కమ్యూనిటీల వ్యర్థాలు నేరుగా ఈ నీటి వనరుల్లోకి చేరడంపై పర్యావరణవేత్తలు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.

### ప్రభుత్వం, హైడ్రా యాక్షన్ ప్లాన్

హైదరాబాద్ ఐటీ కారిడార్ సహా నగరవ్యాప్తంగా ఉన్న చెరువులు, కుంటలను గేటెడ్ కమ్యూనిటీల ఎస్టీపీ వ్యర్థాలు మరియు మురుగునీరు కలుషితం చేస్తుండటంపై తెలంగాణ ప్రభుత్వం మరియు హైడ్రా గట్టి నిఘా పెట్టాయి. కేవలం బిల్డింగులను కూల్చడమే కాకుండా, నీటి వనరులను పునరుద్ధరించడానికి మరియు కాలుష్య కారకాలపై కఠిన చర్యలు తీసుకోవడానికి శరవేగంగా అడుగులు వేస్తున్నాయి. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) మరియు హైడ్రా కలిసి సంయుక్తంగా ప్రత్యేక బఅందాలను రంగంలోకి దించాయి. నగరంలోని ప్రధాన చెరువులలో నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించడానికి అధునాతన సాంకేతికతను వాడుతున్నారు. గేటెడ్ కమ్యూనిటీలు తమ ఎస్టీపీలలోని మురుగునీటిని రాత్రి వేళల్లో నాలాల్లోకి వదులుతున్నాయా లేదా అనేదానిపై ప్రత్యేక నిఘా పెట్టారు. చెరువుల్లోకి వచ్చే మురుగునీటిని తక్కువ ఖర్చుతో శుద్ధి చేయడానికి హైడ్రా సరికొత్త శాస్త్రీయ మార్గాలను అన్వేషిస్తోంది. బిట్స్ పిలానీ (గోవా క్యాంపస్) సహకారంతో "నేచర్ బేస్డ్ వర్టికల్ ఫ్లో కన్‌స్ట్రక్టెడ్ వెట్‌ల్యాండ్" అనే సరికొత్త సాంకేతికతను ప్ర యోగాత్మకంగా ప్రవేశపెడుతున్నారు. దీని ద్వారా, సహజమైన పద్ధతిలోనే మొక్కలు, ప్రత్యేక ని శ్చల పొరల సాయంతో మురుగునీటిని పూర్తిగా శుద్ధి చేసి, ఆ తర్వాతే ఆ నీరు చెరువులోకి వెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. దీనిని బామ్ రుక్న్ ఉద్ దౌలా చెరువు వద్ద పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించారు. నిబంధనలను ఉల్లంఘించే భారీ రియల్ ఎస్టేట్ కంపెనీలు, గేటెడ్ కమ్యూనిటీ అ సోసియేషన్లపై హైడ్రా కమీషనర్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ప్రతీ పెద్ద అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ తమ ఎస్టీపీ రికార్డులను, పనితీరును సమర్పించాల్సి ఉంటుంది. మురుగునీటిని లేదా ని ర్మాణ వ్యర్థాలను చెరువుల బఫర్ జోన్లలో, ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా పారబోస్తే, సదరు వాహనాలను సీజ్ చేయడంతో పాటు బిల్డర్లు, నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తు న్నారు.




మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

### చెరువుల పునరుద్ధరణ

హైడ్రా కేవలం రక్షణ సంస్థగానే కాకుండా చెరువుల జీర్ణోద్ధరణ సంస్థగా కూడా రూపాంతరం చెందింది. తొలిదశలో కుకట్‌పల్లి నల్లచెరువు, బతుకమ్మకుంట, బామ్ రుక్న్ ఉద్ దౌలా వంటి 6 చెరువుల పునరుద్ధరణ పనులను విజయవంతంగా చేపట్టింది. ఇందులో భాగంగా దశాబ్దాలుగా పేరుకుపోయిన ప్లాస్టిక్, రసాయన వ్యర్థాలు మరియు గుర్రపుడెక్కను తొలగించారు. రెండోవిడత ఐటీ కారిడార్ పరిధిలోని తమ్మిడికుంట, సున్నం చెరువు సహా మరో 14 చెరువులను కాలుష్యరహితంగా మార్చేందుకు భారీ బడ్జెట్‌తో పనులు వేగవంతం చేశారు. వర్షపు నీటి కాలువల్లోకి అపార్ట్‌మెంట్ల మురుగునీరు కలవకుండా చూడటానికి హైడ్రా ప్రత్యేక ఇంజనీరింగ్ పనులను చేపట్టింది. ఎస్టీపీ వ్యర్థాలు నేరుగా చెరువుల్లో పడకుండా, వాటిని ప్రధాన సీవరేజ్ లైన్లకు మళ్లించే లా ప్రత్యేక డైవర్షన్ నాలాలను నిర్మిస్తున్నారు.

"కేవలం అందమైన బ్రోషర్లు చూసి కోట్లు పోసి కొనుక్కుంటున్న ఫ్లాట్లు... రేపు మన ఆరోగ్యాలనే గుల్ల చేస్తాయనే నిజం ఇప్పుడు బోధపడుతోంది. అందుకే, అటు 'హైడ్రా' లాంటి ప్రభుత్వ సంస్థలు తీసుకుంటున్న కఠిన చర్యలకు తోడు, గేటెడ్ కమ్యూనిటీల సొసైటీలు కూడా బాధ్యతాయు తంగా వ్యవహరించి తమ ఎస్టీపీలను 100% సమర్థవంతంగా నిర్వహించినప్పుడే ఈ కాంక్రీట్ జంగిల్స్ శాపంగా మారకుండా ఉంటాయి."




22nd ANNIVERSARY

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

శనివారం 03-10-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 167 రూ॥ 6.00







# పేరు పూజారి.. బుద్ధి కామాచారి!?


Hans India

College students, staff allege sexual harassment by asst prof

Lodge complaint with Collector, seek independent inquiry




## ఉద్యోగం గౌరవమైంది..వ్యక్తిత్వం నీచమైంది!




- వృత్తి గురువు.. పిల్లల పాలిట చీడ పురుగు!
- “సికెఏం” కాలేజీకే మచ్చ తెస్తున్న మానవ మృగం వాడు?
- గురువు అనే స్థానానికే మాయని మచ్చ వాడు?
- కేసు నమోదు చేసి కొలువు పీకేస్తే గాని పాపం కడుక్కోలేడు!
- పాఠాలు చెప్పాల్సిన ప్రొఫెసర్.. ప్లే మాన్ వేశాలేస్తున్నాడు?
- “ఎన్ సి సి మహిళా విద్యార్థునులను వేదిస్తున్నాడు?
- కామా చారి వేధింపులు భరించలేక కలెక్టర్ కు పిర్యాదు చేసిన విద్యార్థినులు!
- కలెక్టర్ విచారణ కు ఆదేశిస్తూ కమిటీ ఏర్పాటు!
- వీడియో కాల్స్ చేసి భయపెట్టిస్తున్నాడు?
- భవిష్యత్తు బాగుండాలంటే బయట తనతో కలవాలంటున్నాడు?
- తోటి ఉద్యోగులతో అసభ్యంగా ప్రవర్తిస్తాడని ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు?

- భద్రాచలం ట్రాన్స్ఫర్ అయినా “సి కె ఏం” లోనే పని చేస్తున్నాడు!
- ఓ మాజీ మంత్రి అనుచరుడని కామాచారి చెప్పుకుంటున్నాడు!
- ఆ మాజీ మంత్రి పరువు తీస్తున్నాడు!
- విద్యార్థినులు కలెక్టర్ కు కంప్లైంట్ చేయడంతో వారిని బెదిరిస్తున్నాడు?
- కామాచారి గొప్ప వాడని చెప్పాలని విద్యార్థినులను బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు!



**పూర్తి సమగ్ర కథనం రేపటి మీ “నేటిధాత్రి”లో**



నిష్పక్షపాత కర్తవ్య నిర్వహణ

22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



శనివారం 03-10-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 167 రూ॥ 6.00


# బడుల్లో అల్పాహార విందు

## ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం

## కమ్యూనిటీ కిచెన్లకు రూ.9.17 కోట్ల విరాళం

## నవంబరు 30లోగా పనులు పూర్తి.. డిసెంబరు 9న రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందించే పథకం అమలుకు మరో ముందడుగు పడింది. నాగర్‌కర్నూల్, వికారాబాద్ జిల్లాల్లో కేంద్రీకృత సామూహిక వంటశాలల ఏర్పాటుకు జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు హరేకృష్ణ ఫౌండేషన్‌తో ఒప్పందం చేసుకున్నాయి. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో శుక్రవారం సీఎం సమక్షంలో ఈ ఒప్పందాలు జరిగాయి.

### రెండు జిల్లాలకు భారీ విరాళాలు

నాగర్‌కర్నూల్‌లో కేంద్రీకృత సామూహిక వంటశాల నిర్మాణానికి జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.5.17 కోట్ల చెక్కును హరేకృష్ణ ఫౌండేషన్‌కు అందించింది. సంస్థ సీఎండీ శేఖర్‌రెడ్డి, సీఈవో అనిల్‌బాబు ఈ చెక్కును సీఎం చేతుల మీదుగా అందజేశారు. వికారాబాద్‌లో ఆధునిక కేంద్రీకృత సామూహిక వంటశాల నిర్మాణానికి చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.4 కోట్ల చెక్కును అందించింది. సంస్థ ప్రతినిధి సమంత డే, ఉపాధ్యక్షుడు బుగత సంతోష్‌కుమార్ చెక్కును అందజేశారు.

### నాణ్యతపై ప్రత్యేక దృష్టి

నిధులు అందించిన సంస్థల ప్రతినిధులను సీఎం అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల శారీరక, విద్యా పురోగతిని ఎప్పటికప్పుడు నమోదు చేసి పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కేంద్రీకృత వంటశాలలను కమాండ్ కంట్రోల్ కేంద్రంతో అనుసంధానం చేయాలని ఆదేశించారు.
నవంబరు 30లోగా వంటశాలల నిర్మాణ పనులు పూర్తి చేసి, డిసెంబరు 9న రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సంస్థల ప్రతినిధులకు సీఎం సూచించారు. కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి, హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధి సత్య గౌర చంద్రదాస్ స్వామీజీ, ఇతర ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# మెట్రో.. ఆర్టీసీకి ఉమ్మడి పాస్

- ఒకే పాస్‌తో బస్సు, మెట్రో ప్రయాణం
- రోజువారీ రూ.400.. నెలవారీ రూ.8,500

హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రజా రవాణాను ఏకీకృతం చేసే దిశగా కీలక అడుగు వేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో ఆర్టీసీ-మెట్రో ఉమ్మడి ప్రయాణ పాస్ నేటి నుంచి అందుబాటులోకి వచ్చిందన్నారు. అన్ని మెట్రో స్టేషన్లలో పాస్ జారీ చేస్తారని, ఓఆర్ఆర్ పరిధిలోని ఆర్టీసీ సిటీ బస్సులు, మెట్రోలో ఒకే పాస్‌తో ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. రోజువారీ ఉమ్మడి పాస్ ధర రూ.400, నెలవారీ పాస్ రూ.8,500గా నిర్ణయించారు. ఇందులో రోజువారీ పాస్‌లో మెట్రోకు రూ.300, ఆర్టీసీకి రూ.100; నెలవారీ పాస్‌లో మెట్రోకు రూ.7,000, ఆర్టీసీకి రూ.1,500 చొప్పున ఉంటాయి. ఈ పాస్‌తో 25 లక్షలకు పైగా ఆర్టీసీ ప్రయాణికులు, 4.5 లక్షల మంది మెట్రో ప్రయాణికులకు ప్రయోజనం కలుగుతుందని సీఎం తెలిపారు. మెరుగైన చివరి మైలు అనుసంధానంపై దృష్టి పెట్టామని, బస్సు--మెట్రోకు వేర్వేరు టికెట్ల అవసరం లేకుండా ప్రజా రవాణాను అనుసంధానిస్తున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మొబైల్ ద్వారా టికెట్లు, రోజు, వారం, నెలవారీ పాస్‌లు పొందే సదుపాయాన్ని 'మీ టికెట్' ద్వారా అందుబాటులోకి తెచ్చారు.

# ఖైరతాబాద్‌లో గెలిచేది కాంగ్రెస్‌దే

- ఉప ఎన్నికలోనూ విజయం మాదే: మంత్రి కోమటిరెడ్డి
- ఎస్ఎల్‌బీసీ పనులు 2028 జూన్‌కు పూర్తి చేస్తాం



నల్లగొండ, నేటిధాత్రి:
ఖైరతాబాద్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌దే విజయమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలు మరణించిన స్థానాల్లోనూ సానుభూతి లేకుండా కాంగ్రెస్ అభ్యర్థులే గెలిచారని ఆయన పేర్కొన్నారు. ఖైరతాబాద్‌లోనూ అదే ఫలితం పునరావృతమవుతుందని అన్నారు.
హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న అన్ని ప్రమాదకర ప్రాంతాల పనులను డిసెంబరులోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల్లో ఇప్పటికే 600 మీటర్లు పూర్తయ్యాయని, 2028 జూన్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పారు.
అమెరికాలో ఉద్యోగం చేస్తే ఐదేళ్లలో మూడు ఐదు నక్షత్రాల హోటళ్లు కొనొచ్చన్న వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్‌ను ఉద్దేశించి కోమటిరెడ్డి విమర్శలు చేశారు. కేటీఆర్ సంపన్నుడని, ఆయన వద్ద వందల ఎకరాలు, వ్యవసాయ క్షేత్రాలు ఉన్నాయని పేర్కొంటూ కరవు పరిస్థితుల్లో రైతులకు ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతులకు సరిపడా విద్యుత్తు అందిస్తున్నామని, గతంతో పోలిస్తే వరి సాగు 5 శాతం తగ్గిందని తెలిపారు.

# మరసం కవుల నిబద్ధతే బలం



- ఒత్తిళ్లను తట్టుకుని 40 ఏళ్లుగా కొనసాగడం గొప్ప విషయం
- సాహిత్యం, సామాజిక ఉద్యమాల్లో మంజీరా రచయితల సంఘం కీలక పాత్ర: హరీశ్‌రావు



హైదరాబాద్, నేటిధాత్రి:
ఎన్నో ఒత్తిళ్లు, బెదిరింపులను తట్టుకుని మంజీరా రచయితల సంఘం (మరసం) 40 ఏళ్లుగా కొనసాగుతోందంటే అందులోని కవుల నిబద్ధత, నిజాయితీయే కారణమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు అన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన మరసం 40 ఏళ్ల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మరసం సాహిత్యానికే పరిమితం కాకుండా పలు సామాజిక సమస్యలపై పోరాడిందని పేర్కొన్నారు.

### ప్రజా సమస్యలపై పోరాటం

ఒక సంఘాన్ని నాలుగు దశాబ్దాల పాటు కొనసాగించడం కత్తిమీద సాములాంటిదని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వాల ఒత్తిళ్లు, బెదిరింపులు వచ్చినా మరసం వెనక్కి తగ్గలేదన్నారు. మద్యపాన నిషేధం, ఆకలి చావులు, రైతుల ఆత్మహత్యలు, గుట్కా నిషేధం తదితర ప్రజా, సామాజిక అంశాలపై సంస్థ పోరాడిందని తెలిపారు.

### ఉద్యమానికి పాటలతో ఊపు

తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని అన్నారు. నందిని సిద్ధారెడ్డి రాసిన 'నాగేటి సాలల్లో నా తెలంగాణ' వంటి పాటలు ఉద్యమానికి ఊపునిచ్చాయని పేర్కొన్నారు. సిద్ధారెడ్డి తన పదవులు, వ్యక్తిగత ప్రయోజనాల కంటే సిద్ధాంతానికే ప్రాధాన్యం ఇచ్చారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆఫర్ చేసినట్లు తాను పేర్కొన్న రూ.కోటి మొత్తాన్ని కూడా ఆయన తిరస్కరించారని హరీశ్‌రావు అన్నారు.

### సాహిత్య అకాడమీపై విమర్శలు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాహిత్య అకాడమీని పునరుద్ధరించి నందిని సిద్ధారెడ్డిని తొలి చైర్మన్‌గా నియమించిన ఘనత అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానిదని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సాహిత్య అకాడమీకి చైర్మన్‌ను నియమించలేదని ఆయన విమర్శించారు. ఈ అంశంపై ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ విమర్శలేనని గమనార్హం.

### మంజీరా జలాల వినియోగం

ఉమ్మడి రాష్ట్రంలో మంజీరా నది నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోయామని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం మంజీరాపై పలు చెక్‌డ్యాంలు నిర్మించిందని, మెదక్ జిల్లాకు సాగునీటి ప్రయోజనం కలిగిందని పేర్కొన్నారు.

### పుస్తక పఠనం పెరగాలి

డిజిటల్ యుగంలో పిల్లల్లో పుస్తక పఠనం తగ్గిపోతోందని హరీశ్‌రావు అన్నారు. తల్లిదండ్రులు, ప్రభుత్వాలు పఠన సంస్కృతిని పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. కృత్రిమ మేధస్సుతో కవితలు, పుస్తకాలు రూపొందించే అవకాశం ఉన్నప్పటికీ.. మనిషి అనుభవంతో, గుండె లోతుల్లోంచి రాసే సాహిత్యంలోని జీవం, నిజాయితీకి ప్రత్యామ్నాయం ఉండదన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర, ప్రజా పోరాటాలు భవిష్యత్ తరాలకు చేరాలంటే పుస్తకాలు కీలక ఆధారమని తెలిపారు.
మరసం 40వ వార్షిక మహాసభలో సంస్థ ప్రయాణం, అనుభవాలు, సాహిత్యం, సామాజిక ఉద్యమాలపై చర్చలు జరిగాయి. పలువురు కవులు, రచయితలు పాల్గొన్నారు.

# మెట్రో.. ఆర్టీసీకి కామన్ పాస్



- భాగ్యనగరంలో అందుబాటులోకి.. ప్రజా రవాణాకు మరో ముందడుగు
- ప్రజాభవన్‌లో ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, నేటిధాత్రి:
హైదరాబాద్‌లో మెట్రో, ఆర్టీసీ సేవలను ఒకే పాస్‌తో వినియోగించుకునే అవకాశం అందుబాటులోకి వచ్చింది. మెట్రో--ఆర్టీసీ కామన్ పాస్‌ను శుక్రవారం ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు 15 మంది మంత్రులకు డబ్బులు చెల్లించి డిప్యూటీ సీఎం వన్‌డే ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్‌లను కొనుగోలు చేశారు.

### రేపు మంత్రుల మెట్రో ప్రయాణం

కామన్ పాస్ వినియోగాన్ని ప్రజలకు వివరించేందుకు శనివారం ఉదయం 10 గంటలకు బేగంపేట నుంచి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు మెట్రోలో ప్రయాణిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

### రూ.52 వేల కోట్లతో అభివృద్ధి పనులు

హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. నగరంలో ప్రస్తుతం రూ.52 వేల కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయని చెప్పారు. మెట్రో రెండో దశలో రూ.38 వేల కోట్లతో పనులు చేపడుతున్నామని, 366 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్డును రూ.30,627 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. 21 రేడియల్ రోడ్లను అందుబాటులోకి తీసుకొస్తున్నామని, మూసీ పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.
30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నామని, హైదరాబాద్‌ను అత్యంత నివాసయోగ్య నగరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. నగరంలో పూర్తిగా విద్యుత్ బస్సులను నడిపే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ఆటోలకు రెట్రోఫిట్మెంట్ విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. హిల్ పాలసీని కూడా తీసుకురానున్నట్లు వెల్లడించారు.

### ప్రజా రవాణా బలోపేతమే లక్ష్యం

ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతానికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తూ మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వరకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమన్నారు.
ఆర్టీసీ, మెట్రో, ఆటో సేవలను సమన్వయం చేయడం ద్వారా ఫస్ట్‌మైల్, లాస్ట్‌మైల్ కనెక్టివిటీని మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ప్రజా రవాణా బలోపేతమైతే ట్రాఫిక్, కాలుష్య సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు.

### ఆటో డ్రైవర్లకు న్యాయం చేస్తాం

ఆటో డ్రైవర్లు ప్రజా రవాణాలో కీలక భాగస్వాములని పొన్నం అన్నారు. దాదాపు 12 ఏళ్లుగా పెరగని ఆటో ఛార్జీలను సానుకూలంగా పరిశీలిస్తున్నామని, ప్రజలపై అదనపు భారం పడకుండా ఆటో డ్రైవర్లకు న్యాయం జరిగేలా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ప్రక్రియ ప్రారంభిస్తామని చెప్పారు.

### ఒకే పాస్‌తో సులభ ప్రయాణం

విజన్--2047లో ప్రజా రవాణాకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. ఆర్టీసీ, మెట్రో, ఆటో తదితర రవాణా వ్యవస్థలను సాంకేతికతతో అనుసంధానం చేస్తామని చెప్పారు. ప్రయాణికులకు సులభమైన, సురక్షితమైన, వేగవంతమైన ప్రయాణ సౌకర్యం కల్పించడమే లక్ష్యమన్నారు. భవిష్యత్తులో మరిన్ని రవాణా సేవలను ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకురానున్నట్లు తెలిపారు.

# ట్రాన్స్‌కో, జెన్‌కో, సింగరేణి, డిస్కంలను కాపాడాలి

ట్రాన్స్‌కో, జెన్‌కో, సింగరేణి, డిస్కంలను కాపాడాలి

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి లేఖ రాశారు. టీజీ-ట్రాన్స్‌కోలో 26 శాతం వాటా తగ్గింపు ప్రతిపాదనతో పాటు టీజీ-జెన్‌కో, సింగరేణి, డిస్కంల విషయంలోనూ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ జాతీయ విధానం ఢిల్లీలో ఒకలా.. తెలంగాణలో మరోలా ఎందుకని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని కాంగ్రెస్ మేనిఫెస్టో, రాయ్‌పూర్ ఆర్థిక తీర్మానాలు చెబుతున్నప్పుడు తెలంగాణలో వాటా తగ్గింపు చర్యలు ఎందుకని నిలదీశారు. రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ వెంటనే జోక్యం చేసుకుని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను అడ్డుకోవాలని కోరారు.

# సర్ విచారణ.. ఇంటి వద్దకే!

- ఓటర్లకు ఇబ్బంది లేకుండా ఈసీ కొత్త మార్గదర్శకాలు
- నోటీసులు, పత్రాలు ఇంటివద్దే స్వీకరించనున్న బీఎల్‌వోలు

హైదరాబాద్, నేటిధాత్రి:
ఎస్ఐఆర్ ప్రక్రియలో నోటీసులు అందుకున్న ఓటర్లను ఇకపై విచారణ కోసం కార్యాలయాలకు పిలవకూడదని ఎన్నికల సంఘం ఆదేశించింది. బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) నేరుగా ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు అవసరమైన పత్రాలను అక్కడే స్వీకరించాలి.
అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే విచారణ నిర్వహించాలని, వీలైనంత వరకు ఆన్‌లైన్‌లో చేపట్టాలని తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్‌రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సేకరించిన పత్రాలను అధికారులు ఈసీఐనెట్‌లో అప్‌లోడ్ చేసి ఈఆర్‌ఓ, ఏఈఆర్‌ఓల పరిశీలనకు పంపనున్నారు. అవసరమైన సందర్భాల్లో పెద్దవయసు కుటుంబ సభ్యుడిని ఓటరు తన తరఫున విచారణకు పంపవచ్చని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.
ఎస్ఐఆర్ సమయంలో ఫారం-6కు డిక్లరేషన్ తప్పనిసరని సీఈఓ తెలిపారు. నోటీసుల పరిష్కార వివరాలను ఈఆర్‌ఓ కార్యాలయాల నోటీసు బోర్డులపై ప్రతిరోజూ ప్రదర్శించాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరాలను అందించాలని ఆదేశించారు.

# బీజేపీలోకి సీరియల్ ఆర్టిస్టులు

- స్వర్ణలత సహా పలువురికి కండువా కప్పిన రాంచందర్‌రావు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ తీరుతో ప్రజలు విసిగిపోయారు: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు



హైదరాబాద్, నేటిధాత్రి:
నగరంలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పలువురు సీరియల్ ఆర్టిస్టులు బీజేపీలో చేరారు. టీవీ కళాకారిణి వేములపల్లి స్వర్ణలత సహా పలువురికి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు అవినీతి ఆరోపణలు చేసుకుంటున్నారే తప్ప ప్రజల సమస్యలపై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో బీఆర్ఎస్ అవినీతి చిట్టా బయటపెడతామని కాంగ్రెస్ ఇచ్చిన హామీ అమలు కాలేదన్నారు. ఫసల్ బీమా పథకానికి ప్రీమియం చెల్లించకుండా రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. గాంధీభవన్ వద్ద ఆందోళన చేసిన ఉపాధ్యాయులను అరెస్టు చేయడాన్ని తప్పుబట్టారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ తీరుతో ప్రజలు విసిగిపోయారని, బీజేపీ ప్రత్యామ్నాయంగా ఎదుగుతోందని పేర్కొన్నారు.

# కొడంగల్‌లో సభ పెడతాం.. రేవంత్‌కు చెమటలు పట్టిస్తాం

- ఖైరతాబాద్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం
- పార్టీ మారిన దానం నాగేందర్‌పై ప్రజల్లో ఆగ్రహం: తలసాని

హైదరాబాద్, నేటిధాత్రి:
సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించి ప్రభుత్వానికి సవాల్ విసురుతామని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సిద్దిపేటలో సీఎం సభ ముగిసిన తర్వాత కొడంగల్‌లో తమ సభ నిర్వహిస్తామని తెలిపారు. కొడంగల్ సభతో ముఖ్యమంత్రికి చెమటలు పట్టిస్తామని వ్యాఖ్యానించారు.
కేటీఆర్ నియోజకవర్గమైన సిరిసిల్లలో సీఎం సభ నిర్వహించడాన్ని తలసాని ప్రస్తావించారు. సిరిసిల్ల ఏమైనా పక్క రాష్ట్రంలో ఉందా? అని ప్రశ్నించారు. ఆ సభతో సీఎంకు రాజకీయంగా నష్టమే జరిగిందని ఆయన వ్యాఖ్యానించారు.



ఖైరతాబాద్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ వందకు వంద శాతం గెలుస్తుందని తలసాని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మారిన దానం నాగేందర్‌పై ప్రజల్లో ఆగ్రహం ఉందని, ఈసారి ఓటింగ్ శాతం పెరుగుతుందని అన్నారు. డబ్బులు ఇచ్చినా ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేయరని వ్యాఖ్యానించారు. తమ ఎమ్మెల్యేల సస్పెన్షన్‌ను కూడా ఆయన తప్పుబట్టారు.




- The Illusion of Gated Communities
- Skyscrapers or Hubs of Ill-Health?
- Towers Touching the Sky, Lives Plummeting to the Depths
- Toxins Lurking Behind the Greenery
- The Hidden Peril of Recycled Water!
- STPs Devouring Lakes
- Silent Environmental Destruction
- Government Cracks Down on Polluters!
- Shall We Transform Them into 'Health Havens' or Leave Them as 'Hubs of Ill-Health'?










చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేందర్ రావ్
9063524136, 9908658888

# Environment Struggles amidst the Concrete Jungle

**Hyderabad , NetiDhathri :**
Today, the culture of gated communities is spreading rapidly across cities. Skyscrapers are encroaching upon the airspace meant for birds, and concrete towers are rising where clouds once drifted. It is a stark reality that these gated communities—often viewed as symbols of modernity and luxury—are gradually turning into epicenters of environmental degradation and health issues. Typically, an average village spans about 4,500 acres, where people live freely in harmony with nature. In contrast, under modern urbanization, a population equivalent to that entire village is now crammed into high-rise apartment complexes built on less than five acres of land. The concentration of thousands of people in a limited area is depleting groundwater reserves. The accumulation of tons of wet and dry waste in a single location is severely damaging the local ecosystem. Gated communities often install sewage treatment plants to project an eco-friendly image; however, the reality is quite different. Due to maintenance lapses in many communities, the water is not fully recycled, leaving behind chemicals and harmful bacteria. This partially treated water is used to irrigate lawns and plants within the complex. As it evaporates in the heat, it releases foul odors and harmful aerosols into the air. Consequently, children playing and adults walking in these premises are increasingly prone to respiratory ailments, skin problems, and gastroenteritis. While gated communities once featured only amenities like clubhouses, swimming pools, and supermarkets, the trend has shifted. There is a growing trend of constructing hospitals or multi-specialty clinics—spanning two or three floors—directly within these gated community projects. This is not merely an added amenity but a business strategy designed to capitalize on the healthcare needs of the residents. These buildings are becoming sites where on-the-spot 'treatment' is provided for ailments caused by high population density, polluted air, and recycled water.

## Increasing Pressure on Land

In rural and semi-urban areas, populations that would typically inhabit an expanse of 4,500 acres are now being concentrated into gated communities covering less than five acres. This is placing immense pressure on the land. While air quality in rural areas ranges between 30 and 60, it reaches levels of 120 to 180 (unhealthy) within these gated communities. Consequently, the decline in air quality is leading to a rapid rise in asthma and other respiratory ailments among residents. In villages, waste naturally integrates back into the environment; in contrast, gated communities generate an average of 2 to 5 tons of waste daily, becoming breeding grounds for bacteria and viruses. While limited water usage in villages allows for natural replenishment, the extraction of hundreds of thousands of liters of groundwater daily in gated communities is causing the water table to plummet rapidly. Skyscrapers may symbolize our growth in terms of vertical expansion, yet they are driving our health and ecological balance into the depths of decline. Improperly recycled water and the stress induced by these "concrete jungles" are turning people into patients. Unless builders and governments move beyond a sole focus on profits and take concrete steps toward genuine environmental balance and proper waste management, these skyscrapers are destined to become "islands of ill-health" in the future.

Concrete data and research findings are available regarding the evolving conditions and the environmental and health challenges facing gated communities within Hyderabad's IT corridor (Gachibowli, Hitech City, Kondapur, Manikonda, Tellapur, and Kokapet). IIT Hyderabad conducted a specific study on indoor air quality in high-rise apartments across this IT corridor. Levels of carbon dioxide and toxic fine dust particles inside the apartments were found to have reached hazardous levels. In gated communities around Kokapet and Gachibowli, average PM 2.5 levels were recorded at 52 µg/m³ and PM 10 levels at 116 µg/m³—figures far exceeding international safety standards. The study concluded that even keeping windows closed and running air conditioners offers no protection against this micro-dust. An audit conducted by the National Institute of Urban Management (NIUM) and the GHMC regarding sewage treatment plants (STPs) in private apartments has revealed shocking findings. While only 81% of the audited plants were operational to some extent, the rest were either completely abandoned or existed merely on paper to secure building permits. Millions of liters of contaminated water seep into the ground daily across the IT corridor because inadequately treated water is discharged within the communities or released into nearby open spaces. Consequently, the GHMC has previously imposed fines of up to ¹ 2 lakh on gated community associations in areas like Nallagandla and Manikonda.

## Concrete Jungle Devouring Groundwater

Groundwater levels in the IT belt have plummeted drastically due to the rampant construction of massive high-rise buildings—creating a veritable "concrete jungle." In the vicinity of high-rises in Gachibowli, Tellapur, and Kokapet, the groundwater table has dropped by as much as 15 to 25 meters (approximately 50–80 feet).

Consequently, borewells have dried up, forcing some large gated communities to incur additional monthly expenses ranging from ¹ 10 lakh to ¹ 15 lakh for alternative water supplies and private water tankers. Meanwhile, residents of over 30 colonies and gated communities in areas adjacent to the IT corridor—such as Bachupally, Miyapur, Nizampet, and Nallagandla—are constantly grappling with the menace of pollution. Incidents of small children and the elderly requiring hospitalization due to breathing difficulties—caused by odors from nearby industrial zones and poorly maintained Sewage Treatment Plants (STPs) within apartment complexes—are frequently reported here. Consequently, four out of every ten new large gated community projects in these areas are highlighting "in-house healthcare clinics or hospitals" as a key attraction in their promotional brochures. The National Green Tribunal (NGT) has also expressed concern over the severe contamination of the city's vital drinking water and environmental resources, caused by untreated STP waste from high-rise buildings near IT corridor lakes (such as Durgam Cheruvu and Khajaguda Cheruvu) flowing directly into these water bodies.

To cut costs on waste treatment or due to technical malfunctions, gated community administrators often secretly discharge partially treated or untreated sewage into nearby lakes via local drains and stormwater channels during the night. This leads to severe contamination of water resources; the sewage contains high levels of human waste and detergents (from soaps and shampoos). These contain high levels of chemicals such as nitrogen and phosphorus. Once these chemicals mix with the pond water, they act as potent fertilizers for algae and water hyacinths. Consequently, within just a few months, the entire pond becomes blanketed in a thick layer of green water hyacinths. Many lakes in Hyderabad's IT corridor are facing extinction in this very manner. The dense mat of algae and water hyacinths prevents sunlight and atmospheric oxygen from penetrating the water. Furthermore, bacteria decomposing the sewage waste consume vast amounts of the dissolved oxygen present in the water. As oxygen levels plummet to zero, fish and other aquatic organisms suffocate and die in the thousands, floating to the surface. Untreated water from Sewage Treatment Plants (STPs) contains hazardous bacteria such as E. coli and fecal coliforms. When this water enters the lakes, it becomes foul, leading to a massive proliferation of mosquitoes and flies. Residents in the vicinity are exposed not only to mosquito-borne diseases like dengue and malaria but also to airborne skin ailments and respiratory issues. A lake is not merely a visible water body; it serves as a vital recharge system that channels water into the earth's subsurface layers. When chemicals from Sewage Treatment Plants (STPs) enter the lake, the toxic water gradually seeps into the ground. Consequently, water in borewells within a 2-to-3-kilometer radius becomes contaminated, turning toxic due to increased hardness, salinity, and fluoride levels. STP waste contains heavy metals—such as cadmium, chromium, and nickel—and microplastics, originating from the various cleaning agents and cosmetics used in apartments. These substances accumulate in the bodies of algae and fish within the lake. Consuming such fish severely impacts human health, leading to life-threatening conditions like liver disorders and cancer. Once a thriving tourist attraction, the lake is now choked with water hyacinths and emits a foul odor, primarily due to the influx of drainage water and STP discharges from surrounding high-rise buildings. Environmentalists and the National Green Tribunal (NGT) have expressed strong indignation over the direct discharge of waste from gated communities in the area into these water bodies.

## Government and HYDRAA Action Plan

The Telangana government and HYDRAA have intensified their monitoring of the pollution affecting lakes and ponds across the city—including the Hyderabad IT corridor—caused by sewage and waste from gated communities' Sewage Treatment Plants (STPs). Beyond merely demolishing unauthorized structures, they are taking rapid strides to restore water bodies and enforce strict measures against polluters. The Telangana Pollution Control Board (TGPCB) and HYDRAA have jointly deployed special teams to the field. Advanced technology is being utilized to continuously monitor water quality in the city's major lakes. Special surveillance is in place to detect whether gated communities are discharging untreated sewage from their STPs into drains during the night. HYDRAA is exploring innovative, scientific, and cost-effective methods to treat sewage flowing into the lakes. In collaboration with BITS Pilani (Goa Campus), they are piloting a new technology known as "Nature-Based Vertical Flow Constructed Wetlands." Plans have been formulated to fully purify sewage using plants and specialized stationary layers—employing a natural process—before the water enters the lake. A pilot project for this initiative was launched at the Bam Rukn-ud-Dowla lake. The HYDRA Commissioner has issued stern warnings to major real estate companies and gated community associations that violate regulations. Every large apartment complex is required to submit records regarding their Sewage Treatment Plants (STPs) and operational performance. If sewage or construction debris is illegally dumped in lake buffer zones or Full Tank Level (FTL) areas, the vehicles involved are seized, and criminal cases are registered against the builders and management.

## Lake Restoration

HYDRA has evolved beyond its role as a protection agency to become an organization dedicated to lake restoration. In the first phase, it successfully undertook restoration work on six lakes, including Kukatpally Nalla Cheruvu, Bathukammakunta, and Bam Rukn-ud-Dowla. As part of this effort, accumulated plastic waste, chemical waste, and water hyacinth—which had built up over decades—were removed. In the second phase, work has been accelerated with a substantial budget to de-pollute another 14 lakes, including Thammidikunta and Sunnam Cheruvu in the IT corridor. HYDRA has also undertaken specific engineering works to prevent apartment sewage from mixing with stormwater drains. Special diversion drains are being constructed to redirect STP waste into main sewerage lines, preventing it from flowing directly into lakes.

"We are realizing only now that the flats we purchased for crores—after being swayed by attractive brochures—could ultimately ruin our health. Therefore, alongside the strict measures taken by government bodies like HYDRA, gated community societies must also act responsibly and ensure their STPs operate with 100% efficiency; only then can we prevent these 'concrete jungles' from becoming a curse."

# దేవాలయాల్లో చోరీ కేసును ఛేదించిన పోలీసులు..నిందితుడు అరెస్ట్



ఫ్యూచర్ సిటీ / ఆమనగల్లు , నేటిధాత్రి:
దేవాలయాల్లో చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ఆమనగల్లు పోలీసులు అరెస్ట్ (ాతీతీవర్ ) చేసి, అతని వద్ద నుంచి సుమారు రూ.1.65 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. విట్టాయిపల్లి గ్రామ సమీపంలోని హనుమాన్, పెద్దమ్మ దేవాలయాల్లో జరిగిన చోరీలపై కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాలు, క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్ విభాగం సహకారంతో దర్యాప్తు చేపట్టారు నాగర్‌కర్నూల్ జిల్లా గంటరావుపల్లి గ్రామానికి చెందిన పెద్దముక్కల ఈశ్వర్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణలో పెద్దకొత్తపల్లి, పానగల్లు, గంటరావుపల్లి, కందుకూరు ప్రాంతాల్లో జరిగిన ఇతర దేవాలయ చోరీల్లో కూడా అతని ప్రమేయం ఉన్నట్లు వెల్లడయ్యిందని తెలిపారు. నిందితుడి వద్ద నుంచి వెండి వస్తువులు, ఇత్తడి దీపాలు, గంటలు, రాగి పాత్రలు, బంగారు పూత వస్తువు, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# గూడూరు జయశ్రీ కుటుంబానికి విముక్తి కల్పించాలి!



హన్మకొండ, నేటిధాత్రి:
హన్మకొండలోని 52వ డివిజన్ రాంనగర్ కు చెందిన గూడూరు జయశ్రీ కుటుంబానికి విముక్తి కల్పించాలని ప్రజా సంఘాల జెఎసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం భాధితురాలిని బంధించిన ఇంటివద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశ్రీని ఆమె అత్త మీరాబాయితో పాటు భర్త రాధాకృష్ణ అదనపు కట్నం తేవాలని వేధించారని,దీంతో ఆమె వారిపై కేసుపెట్టగా రాంనగర్ లోని ఇల్లుతో పాటు ఇతర ఆస్తులను నోటరి డాక్యుమెంట్ ద్వారా రాసిచ్చారని తెలిపారు. 11రోజుల క్రితం జయశ్రీతో ఆమె మైనర్ కూతురు తేజస్వినిని గుర్తు తెలియని వ్యక్తులను తీసుకొచ్చి ఇల్లు ఖాళీ చేయాలని బెదిరించారని వారు నిరాకరించడంతో బలవంతంగా ఇంట్లో అక్రమంగా బంధించి చిత్రహింసలు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

- జయశ్రీ సమస్యపై ప్రభుత్వం స్పందించాలి!
- ఇంట్లో బంధించి 11 రోజులైనా చర్యలేవి?
- అత్త మీరాబాయిపై చర్యలు తీసుకోవాలి!
- గతంలో రాసిచ్చిన ఇల్లు ఇతర ఆస్తులు ఇప్పించాలి!
- ఎమ్మెల్యే సీపీ కలెక్టర్ దృష్టి సారించాలి!
- ప్రజా సంఘాల జెఎసి చైర్మన్ మాదాసి సురేష్!

బాధితురాలి తరుపున ప్రజా సంఘాల నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. వెంటనే జయశ్రీ సమస్యపై ప్రభుత్వం స్పందించాలని ఎమ్మెల్యే,సీపీ,జిల్లా కలెక్టర్ దృష్టి సారించి గతంలో ఆమెకు రాసిచ్చిన ఇల్లు తో పాటు ఇతర ఆస్తులు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.లేని పక్షంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు గట్టిగొప్పుల రాములు, మోటపోతుల అభిజిత్, మాదాసి కట్టమల్లు,గట్టి కొప్పుల పద్మ,సంగ సుగుణ,గూడూరు కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

## పర్వతగిరిలో బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

పర్వతగిరి, నేటిధాత్రి:
మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆపద సమయంలో అండగా ఉంటామని భరోసా కల్పించారు.





అన్నారం గ్రామంలో న్యాయవాది గొడుగు నికేష్, పెద్దతండాలో ప్రమాదంలో మృతి చెందిన నునావత్ భద్రు--సరోజ, బుర్గుమల్లలో లక్ష్మిచంద్ర, మంగ్యవాల్య తండాలో లకావత్ వెంకన్న, కల్లెడలో బాలయ్య, గొరుగుట్ట తండాలో మూన్య మృతులకు ఎమ్మెల్యే నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కుటుంబ సభ్యులను కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఆపద సమయంలో వారు ఒంటరిగా భావించాల్సిన అవసరం లేదని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.
కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సావిత్రి, సర్పంచ్ శంకర్, కల్లెడ పీఏసీఎస్ చైర్మన్ పిన్నింటి అనిల్‌రావు, చౌటపల్లి పీఏసీఎస్ చైర్మన్ అత్తి కుమారస్వామి, మాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్, ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ గొడుగు బిక్షపతి, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాలుష్యానికి కారణమెవరు!?

- ఏటా చలికాలంలోనే ఢిల్లీకి కాలుష్య గండం
- తాత్కాలిక చర్యలతో సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికేనా?

న్యూఢిల్లీ , నేటిధాత్రి:
ఢిల్లీ పేరు చెప్పగానే నేటి కాలంలో టక్కున గుర్తుకొచ్చేది కాలుష్యం. కొన్నేళ్లుగా దేశ రాజధానిని ఈ కాలుష్య మహమ్మారి శాసిస్తోంది. రాత్రి, పగలు అనే తేడా లేకుండా వాయు కాలుష్యం కోరలు చాస్తోంది. గాలి పీల్చుకోవాలంటేనే భయపడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అసలు ఢిల్లీలో కాలుష్యం ఇంతలా పెరిగిపోవడానికి కారణమెవరు? ఏటా సమస్య తీవ్రతరం అవుతున్నా ఎందుకు శాశ్వత పరిష్కారం దొరకడం లేదు? అన్న ప్రశ్నలకు మాత్రం సమాధానం లభించడం లేదు.

### చలికాలం వస్తేనే చర్యలు..

చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకున్న తర్వాతే పాలకులు అప్రమత్తమవుతున్నారు. ప్రతి ఏటా శీతాకాలం ప్రారంభంలో ఢిల్లీ ప్రభుత్వం కాలుష్య నియంత్రణకు కొన్ని చర్యలను ప్రకటించడం ఒక క్రమం తప్పని వ్యవహారంగా మారింది. సోమవారం కూడా అదే జరిగింది. పలురకాల నిర్మాణాలు, కూల్చివేతలపై ఆంక్షలు విధించారు. కార్యాలయ వేళల్లో మార్పులు చేశారు. ఉద్యోగుల్లో కొంతమందిని ఇంటి నుంచే పనిచేయాలని సూచించారు. నగరం వెలుపల నమోదైన వాహనాల ప్రవేశంపై నియంత్రణలు విధిస్తున్నారు. పార్కింగ్ చార్జీలను పెంచుతున్నారు. ఇవన్నీ ఎప్పటి నుంచి అమల్లోకి వస్తాయన్నది పక్కన పెడితే.. శీతాకాలం రాకముందు వరకు సాధారణంగా సాగిన కార్యకలాపాలు ఇప్పుడు ఒక్కసారిగా అత్యంత ప్రమాదకరమైనవిగా కనిపించడం గమనార్హం. కాలుష్యం తీవ్రరూపం దాల్చిన తర్వాత తీసుకునే ఈ చర్యలు తాత్కాలిక ఉపశమనాన్ని ఇవ్వవచ్చేమో కానీ, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపగలవా అన్నదే అసలు ప్రశ్న.

### వాహన కాలుష్యంపై కొరడా..

ఇప్పటికే అమల్లో ఉన్న 'నో ఫ్యూయల్--నో పీయూసీ' విధానాన్ని మరింత కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయిస్తోంది. ఆటోమేటిక్ నంబర్‌ప్లేట్ గుర్తింపు కెమెరాలు ఉన్న 500 పెట్రోల్ బంకుల్లో పాత వాహనాలపై ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టనున్నట్లు చెబుతోంది. దాదాపు రెండున్నర లక్షల వాహనాలకు ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించనున్నారు.
ప్రజా రవాణాను పెంచేందుకు ప్రస్తుతం ఉన్న ఐదువేల విద్యుత్ బస్సులకు మరో 150 బస్సులను చేర్చాలని ప్రభుత్వం భావిస్తోంది. పార్కింగ్ ఫీజులను భారీగా పెంచితే ప్రజలు వ్యక్తిగత వాహనాలను పక్కనపెట్టి ప్రజా రవాణా వైపు మళుతారని పాలకులు భావిస్తున్నారు. కానీ ప్రజలు ప్రజా రవాణాపై ఆధారపడాలంటే ముందుగా అందుకు తగిన వ్యవస్థ అందుబాటులో ఉండాలి.

### బస్సులు సరిపోని పరిస్థితి..

ఢిల్లీలో రోజువారీ ప్రయాణ అవసరాలకు సుమారు 14 వేల బస్సులు అవసరమని అంచనా. కానీ ప్రస్తుతం అందులో సగం మాత్రమే అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. నగర ప్రయాణికుల అవసరాలను తీర్చే స్థాయిలో ప్రజా రవాణా వ్యవస్థ లేకపోతే వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించడం అంత సులభం కాదు.

మెట్రో వ్యవస్థ ఉన్నప్పటికీ నగరంలోని మొత్తం ప్రయాణికుల్లో పరిమిత శాతం మాత్రమే దాన్ని వినియోగిస్తున్నారు. చివరి మైలు అనుసంధానం సరిగా లేకపోవడం, బస్సులు అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలు కూడా ప్రజలను వ్యక్తిగత వాహనాల వైపు నెట్టుతున్నాయి. అందుకే కాలుష్య నియంత్రణలో భాగంగా ప్రజా రవాణాను బలోపేతం చేయడం అత్యంత కీలకం.

### చలికి చెత్త మంటలు..

చలికాలంలో మరో సమస్య చెత్త, బొగ్గు, కట్టెలను కాల్చడం. వెచ్చదనం కోసం పేదలు, నిరాశ్రయులు చెత్తను కాల్చడం వల్ల కూడా గాలిలో కాలుష్యకారకాలు పెరుగుతున్నాయి. దీనిని అరికట్టేందుకు తాత్కాలికంగా విద్యుత్ హీటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తే ప్రజలు అక్కడికి వెళ్లి చలికాచుకుంటారని ప్రభుత్వం భావిస్తోంది.
కానీ సమస్యను లోతుగా పరిశీలిస్తే కేవలం కొన్ని హీటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్లనే ఈ సమస్యకు పరిష్కారం లభించదు. ప్రజలకు అందుబాటులో ఉండే శాశ్వత వసతి, రాత్రి ఆశ్రయ కేంద్రాలు, తగిన విద్యుత్ సదుపాయాలు కల్పించడంతో పాటు బహిరంగంగా వ్యర్థాలను కాల్చకుండా కఠిన చర్యలు తీసుకోవాలి.

### టపాసులపైనా ఏటా వివాదమే..

కాలుష్యకాలం కమ్ముకొచ్చినప్పుడల్లా బాణాసంచా వినియోగం కూడా పెద్ద సమస్యగా మారుతోంది. ముఖ్యంగా దీపావళి సమయంలో టపాసుల వినియోగంపై ఆంక్షలు విధించాలా? వద్దా? అనే చర్చ ఏటా జరుగుతోంది. బాణాసంచా వల్ల వాయు కాలుష్యం మరింత పెరుగుతుందని ఒకవైపు పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తుంటే.. మరోవైపు సంప్రదాయాలు, ప్రజల హక్కులను కూడా పరిగణనలోకి తీసుకోవాలనే వాదనలు వినిపిస్తున్నాయి.
టపాసుల వినియోగంపై దాఖలైన పిటిషన్ సందర్భంగా సుప్రీంకోర్టు కూడా పూర్తిస్థాయి నిషేధానికి అనుకూలంగా లేదని, అయితే రోజంతా బాణాసంచా కాల్చడాన్ని అనుమతించలేమనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. గతంలో ఢిల్లీలో బాణాసంచాపై కఠిన ఆంక్షలు అమలు చేశారు. కాలుష్య భయం పెరగడంతో ప్రజల్లోనూ టపాసుల వినియోగంపై కొంత మార్పు కనిపించింది.
పంట వ్యర్థాల దహనం మరో కారణం..
ఢిల్లీ కాలుష్యానికి నగరంలోనే ఉన్న కారణాలు మాత్రమే కాదు.. పొరుగురాష్ట్రాల ప్రభావం కూడా ఉంటోంది. ముఖ్యంగా పంజాబ్, హరియాణా తదితర ప్రాంతాల్లో పంట కోతల అనంతరం వ్యవసాయ వ్యర్థాలను పొలాల్లోనే తగలబెట్టడం వల్ల వెలువడే పొగ ఢిల్లీ వైపు చేరుతుందని నిపుణులు చాలాకాలంగా చెబుతున్నారు.
ఈ సమస్యకు సంబంధించి కేంద్రం, ఢిల్లీతో పాటు పొరుగు రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది. రైతులు పంట వ్యర్థాలను కాల్చకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలి. వ్యర్థాలను సేకరించి ఇతర అవసరాలకు వినియోగించే వ్యవస్థను విస్తరించాలి. కేవలం జరిమానాలు విధించడం ద్వారా రైతుల సమస్య పరిష్కారం కాదు.

### పాలకులు మారినా.. సమస్య మారదా?

ఢిల్లీలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కాలుష్యం మాత్రం రాజకీయాలకు అతీతంగా కొనసాగుతున్న సమస్యగా మారింది. ప్రభుత్వం మారిన ప్రతిసారీ కాలుష్య నియంత్రణకు కొత్త ప్రణాళికలు ప్రకటిస్తున్నారు. కానీ గతంలో అమలు చేసిన అనేక చర్యలే మళ్లీ కొత్త రూపంలో తెరపైకి వస్తున్నాయి.
కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకున్నప్పుడు నిర్మాణాలపై ఆంక్షలు విధించడం, వాహనాలపై నియంత్రణలు, పాఠశాలలకు సెలవులు, కార్యాలయాల పనివేళల్లో మార్పులు వంటి తాత్కాలిక చర్యలు తీసుకుంటున్నారు. పరిస్థితి కొంత మెరుగుపడగానే వాటిని సడలిస్తున్నారు. దీంతో మరుసటి ఏడాది మళ్లీ అదే సమస్య మొదలవుతోంది.

### అసలు కారణాలను గుర్తించాలి..

కాలుష్యానికి ఒక్క కారణాన్ని చూపడం సాధ్యం కాదు. వాహనాల పొగ, నిర్మాణాల దుమ్ము, పారిశ్రామిక ఉద్గారాలు, చెత్త దహనం, పంట వ్యర్థాల దహనం, బాణాసంచా, వాతావరణ పరిస్థితులు.. ఇవన్నీ కలిసి పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తున్నాయి.
అందుకే ఒకే శాఖతో ఈ సమస్యను పరిష్కరించడం సాధ్యం కాదు. పర్యావరణ, రవాణా, పురపాలక, పరిశ్రమలు, వ్యవసాయం తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలి. ఢిల్లీతో పాటు పరిసర రాష్ట్రాలను కలుపుకొని దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి.

### తాత్కాలిక ఉపశమనం కాదు.. శాశ్వత పరిష్కారం కావాలి

ప్రతి ఏటా కాలుష్యం పెరిగిన తర్వాత అత్యవసర చర్యలు చేపట్టడం వల్ల ప్రజలకు తాత్కాలిక ఉపశమనం మాత్రమే లభిస్తుంది. కాలుష్యాన్ని అరికట్టాలంటే ఏడాది పొడవునా పర్యవేక్షణ, నియంత్రణ కొనసాగాలి. ప్రజా రవాణా వ్యవస్థను గణనీయంగా పెంచాలి. పాత, కాలుష్యకారక వాహనాలను దశలవారీగా తొలగించాలి. నిర్మాణ ప్రదేశాల్లో దుమ్ము నియంత్రణ నిబంధనలను కఠినంగా అమలు చేయాలి.
పంట వ్యర్థాల దహనానికి ప్రత్యామ్నాయాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలి. బహిరంగంగా చెత్తను కాల్చడాన్ని పూర్తిగా అరికట్టాలి. పారిశ్రామిక కాలుష్యంపై నిరంతర తనిఖీలు చేపట్టాలి. కాలుష్య నియంత్రణ చర్యలను కాగితాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో అమలు చేయాలి.

# రచ్చబండలతో.. స్వచ్ఛత బాట




## నల్లబెల్లిలో కొత్తగా నిర్మాణం.. చెత్త వేరు చేయడంపై అవగాహన

వర్ధన్నపేట, నేటిధాత్రి:
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో గ్రామ ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన పెంపొందించడంతో పాటు ఇంటి, పరిసరాల పరిశుభ్రతను కాపాడేలా గ్రామంలో నూతన రచ్చబండలను ఏర్పాటు చేశారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక గ్రామసభ నిర్వహించిన అనంతరం గ్రామ బస్టాండ్ ప్రాంగణంలో సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

### నాలుగు రకాల వ్యర్థాలపై అవగాహన

రచ్చబండలపై తడి చెత్త, పొడి చెత్త, పారిశుద్ధ్య చెత్త, ప్రత్యేక చెత్తను వేర్వేరుగా గుర్తించేలా ప్రభుత్వ మార్గదర్శకాలను వివరిస్తూ గద్దెలను నిర్మించారు. ఆయా రకాల వ్యర్థాలను వేర్వేరుగా సేకరించడం, వాటిని సరైన విధంగా నిర్వహించడం వల్ల గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుపడుతుందని ప్రజలకు వివరించారు.

### పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

ఇంటి పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తడి--పొడి చెత్తను కలపకుండా వేర్వేరుగా ఉంచాలని సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ కోరారు. రచ్చబండల ద్వారా నిరంతరం స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.




కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేకల దేవేందర్, గ్రామ కార్యదర్శి షేక్ హుస్సేన్, వార్డు సభ్యులు, గ్రామస్థాయి అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ



వర్ధన్నపేట, నేటిధాత్రి:
మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. పట్టణ అధ్యక్షుడు ఈగ దామోదర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పాలకుర్తి సారంగపాణి, మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మండల అధ్యక్షుడు పోశాల వెంకన్నగౌడ్ పాల్గొని రోగులకు పండ్లు అందించారు. ఈ సందర్భంగా గాంధీజీ సత్యం, అహింస, సేవా మార్గాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నేనావత్ శిభారాణి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీ పరకాలలో నీ జాడ ఏదీ..?

- కాంగ్రెస్ పాలనలోనూ విగ్రహానికి నోచుకోని మహాత్ముడు
- వచ్చే గాంధీ జయంతికైనా ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్




పరకాల,నేటిధాత్రి
జాతిపిత మహాత్మాగాంధీ జయంతి రోజున పరకాల పట్టణంలో ఆయన విగ్రహం లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. గతంలో అంబేద్కర్ సెంటర్‌లో గాంధీజీ విగ్రహం పట్టణానికి ఒక గుర్తింపుగా ఉండేది. విగ్రహం దెబ్బతినడంతో గత ప్రభుత్వం దానిని తొలగించినప్పటి నుంచి ఇప్పటివరకు కొత్త విగ్రహం ఏర్పాటు కాలేదు. దీంతో గాంధీ జయంతి సందర్భంగా పట్టణ ప్రజలు ఆయన విగ్రహం ఎక్కడా లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గాంధీ జయంతి కార్యక్రమాల్లో భాగంగా చాపలబండలోని గాంధీజీ విగ్రహానికి నివాళులర్పించాల్సిన పరిస్థితి నెలకొంది. అంబేద్కర్,కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలు ఉండగా పట్టణంలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉన్న సమయంలోనైనా గాంధీజీ విగ్రహ ఏర్పాటుపై స్థానిక ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని వచ్చే గాంధీ జయంతి నాటికైనా పట్టణంలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### గాంధీజీ ఆశయాలు నేటికీ ఆదర్శం

వైశ్య సంఘం నాయకుడు,మాజీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ అహింస,సత్యాగ్రహం,సత్యం వంటి విలువలను సమాజానికి అందించారని అన్నారు. ఆయన సేవలు,ఆశయాలను భావితరాలకు గుర్తుచేసేలా పరకాల పట్టణంలో గాంధీజీ విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో అంబేద్కర్ సెంటర్ లో గాంధీజీ విగ్రహం ధ్వంసం కావడం బాధాకరమన్నారు. అదే ప్రదేశంలో నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేసి,తగిన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని వచ్చే ఏడాది గాంధీ జయంతి నాటికి విగ్రహం ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.



-మాజీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గందె వెంకటేశ్వర్లు

### విగ్రహం తొలగించి..ఏళ్లు గడిచినా..ఏర్పాటు లేదు

అంబేద్కర్ సెంటర్‌లో గతంలో ఏర్పాటు చేసిన గాంధీజీ విగ్రహం దెబ్బతినడంతో తొలగించారు. అప్పటి నుంచి కొత్త విగ్రహం ఏర్పాటు చేయకపోవడంతో ఆ ప్రాంతంలో గాంధీజీ విగ్రహం కనిపించడం లేదు. ఏటా గాంధీ జయంతి సందర్భంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ పట్టణంలో ఆయన విగ్రహం లేకపోవడం వెలితిగా మారింది. దీంతో నివాళులర్పించేందుకు చాపలబండలోని గాంధీజీ విగ్రహం వద్దకు వెళ్లాల్సి వస్తోంది. ఇప్పటికైనా అంబేద్కర్ సెంటర్‌లో విగ్రహం ఏర్పాటు చేసి,పరిసరాలను అభివృద్ధి చేయాలి.



-ఆముదాలపల్లి మల్లేశం గౌడ్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే

## కాంగ్రెస్ కార్యదర్శి, ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం



**మెట్‌పల్లి, నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, ఉపాధ్యక్షుడు ఖలీద్ లను జమైతుల్ ఉలేమా మెట్‌పల్లి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సంఘ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా,ఖలీద్ లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనారిటీలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఖారీ మహమూద్-ఉల్-హసన్ సాహెబ్ - జమియత్ ఉలమా ముత్పల్లి అధ్యక్షులు, మౌలానా అబ్దుల్ హమీద్ సాహెబ్ -మదరసా అరబియా తజ్వీద్-ఉల్-ఖురాన్ నాజిమ్. హాఫిజ్ అబ్దుల్ అజీజ్ సాహెబ్ - జమియత్ ఉలమా ముత్పల్లి ఉపాధ్యక్షులు. ముఫ్తీ అబూ బకర్ సిద్దిక్ సాహెబ్ - జమియత్ ఉలమా ముత్పల్లి ప్రధాన కార్యదర్శి. హాఫిజ్ ఉస్మాన్ సాహెబ్ - జమియత్ ఉలమా ముత్పల్లి కోశాధికారి. తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల, నేటిధాత్రి:** పట్టణంలోని అమరవీరుల మైదానం(స్మారక భవనం)సాయిల బండ వద్ద జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరై,మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం,అహింస,శాంతి,సేవ మార్గాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టి,ఆయన చూపిన మార్గంలో పయనించడమే జాతిపితకు మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు.

## అంగన్ వాడి కేంద్రం లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండల కేంద్రంలోని అంగన్‌వాడి చిట్యాల కేంద్రం 2 లో అంగన్‌వాడి టీచర్ పుల్ల భాగ్యలక్ష్మి అధ్యక్షతన జాతిపిత మహాత్మ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కొట్లాడి ఆ భారతీయులందరికీ స్వేచ్ఛ స్వాతంత్య్రాన్ని అందించిన గొప్ప సంఘసంస్కర్త అన్నారు. ఆయన దేశానికి ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి ఆయన చూపిన మార్గంలో శాంతియుతంగా పయనిస్తూ నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవలన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా వినోద పిల్లలు పాల్గొన్నారు

## మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు.



**చిట్యాల, నేటిధాత్రి:** మహాత్మా గాంధీ,మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దబ్బెట అనిల్ ఆధ్వర్యంలో మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించడం జరిగింది.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దబ్బెట అనిల్ మాట్లాడుతూ సత్యం అహింస శాంతి అనే సిద్ధాంతాలతో స్వాతంత్ర ఉద్యమాన్ని స్ఫూర్తినిచ్చి యావత్ దేశాన్ని ఏకతాటిపై నడిపించిన జాతి పిత మహాత్మా గాంధీ, దేశ ఐక్యత, సమగ్రత కోసం కృషి చేసిన మహనీయుడు...నిజాయతీకి నిలువెత్తు నిదర్శనం దివంగత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారు చేసిన త్యాగాలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షులు పింగిలి జ్యోతి జిల్లా స్పోర్ట్స్ చైర్మన్ దొడ్డి కిష్టయ్య జిల్లా నాయకులు చిలుకల రాయకోమురు చిట్యాల టౌన్ అధ్యక్షులు గంగాధర రవీందర్ సర్పంచ్ లు కొడారి అశోక్ పర్లపల్లి రవి మాజీ ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్ ఉపసర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు ముద్దం నాగరాజు సీనియర్ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ బుర్ర లక్ష్మణ్ గౌడ్ సిరిపురం కుమారస్వామి కాల్వ లక్ష్మారెడ్డి ఆరెపల్లి సర్పంచ్ రాములు కొత్త మైసయ్య కొత్తం మార్కండేయ గ్రామ వార్డు సభ్యులు శనిగరపు మొగిలి తీగల నాగరాజు ఏకు కిషన్ గుర్రపు సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

# సత్యం,అహింసా మార్గంలోనే సమాజ ప్రగతి మేయర్ ధర్ని మధుకర్



**మంచిర్యాల, నేటిధాత్రి:** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మేయర్ ధర్ని మధుకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మేయర్ ధర్ని మధుకర్, మున్సిపల్ కమిషనర్ జి. అన్వేష్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్‌లు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పోషించిన కీలక పాత్రను,సత్యం,అహింసా మార్గంలో ఆయన సాగించిన పోరాటాన్ని స్మరించుకున్నారు. మహాత్మా గాంధీ చూపిన సత్యం,అహింసా, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మేయర్ ధర్ని మధుకర్ సూచించారు. గాంధీజీ ఆశయాలను ఆచరిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్,స్థానిక కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.

## పరకాల మున్సిపాలిటీలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**పరకాల, నేటిధాత్రి:** పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్,మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బంది తో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ సేవలను,దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. గాంధీజీ బోధించిన సత్యం,అహింస,శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పేర్కొన్నారు.

## కరెంట్ షాక్ తో యువతి మృతి



**కొడిమ్యాల, నేటిధాత్రి:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో జనగం రూప ఈరోజు ఉదయం బట్టలు పిండుతున్న సమయంలో కరెంట్ షాక్ తో మృతి చెందినట్లు సమాచారం. మృతురాలికి ఇద్దరు కుమారులు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జై కిసాన్ స్ఫూర్తితో రైతులకు గౌరవం



▶▶బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శివకృష్ణ....

**మంచిర్యాల, నేటిధాత్రి:** 'జై జవాన్.. జై కిసాన్' నినాద స్ఫూర్తితో దేశానికి సేవ చేసిన మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు, చెన్నూర్ కౌన్సిలర్ శివకృష్ణ అన్నారు. లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని శుక్రవారం చెన్నూర్ మండలం సుద్దాల గ్రామంలో రైతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థలో రైతుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. రైతుల సంక్షేమం,వ్యవసాయ అభివృద్ధికి సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. శాస్త్రి చూపిన దేశభక్తి, క్రమశిక్షణ, సాదాసీదా జీవన విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. రైతులను సన్మానించడం ద్వారా వారి కృషిని గుర్తించి గౌరవించే అవకాశం లభించిందని తెలిపారు. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితేనే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజశేఖర్,శంకర్, సత్యం,రాజన్న,వెంకటేష్,రాజేష్ తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**ఉప్పల్, నేటిధాత్రి:** ఉప్పల్: మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఉప్పల్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ వార్డు కార్యాలయ ఆవరణలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు ఈగ ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన కీలక పాత్రను, దేశం కోసం ఆయన చేసిన సేవలు, త్యాగాలను స్మరించుకున్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప్పల్, చిలకనగర్ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

## పరకాల పట్టణంలో కార్గో సేవలు ప్రారంభం




**పరకాల, నేటిధాత్రి:** పట్టణ ప్రజలకు రవాణా సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో పట్టణంలో కార్గో సేవలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సేవలు అందుబాటులోకి రావడంతో పార్శిళ్లు,వివిధ రకాల వస్తువులను ఇతర ప్రాంతాలకు పంపించాలనుకునే ప్రజలకు సౌకర్యం కలగనుంది. స్థానికంగా కార్గో సేవలు ప్రారంభం కావడం వ్యాపారులు,చిరు వ్యాపారులు,వినియోగదారులకు ఉపయోగకరంగా మారనుంది. వస్తువుల రవాణా కోసం ఇతర ప్రాంతాలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గడంతో పాటు,సమయం ఆదా అయ్యే అవకాశం ఉంది. పట్టణంలో కార్గో సేవలు అందుబాటులోకి రావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సేవలను ప్రజలు,వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

## 21వ వార్డులో నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**పరకాల, నేటిధాత్రి:** పట్టణ మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో నగర అభివృద్ధి నిధులతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్,స్థానిక వార్డు కౌన్సిలర్ సుధమల్ల రమేష్ ప్రారంభించారు. కొబ్బరికాయ కొట్టి రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వార్డు అభివృద్ధిలో భాగంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. నూతన సీసీ రోడ్డు నిర్మాణంతో కాలనీవాసులకు రాకపోకల సౌకర్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,సమన్వయ కమిటీ సభ్యులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేద ప్రజలకు కొండంత అండ

▶▶నిరుపేద అనారోగ్య బాధితునికి రూ.3 లక్షల ఎల్‌ఓసీ

**కాప్రా, నేటిధాత్రి:** మీర్పేట్--హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ కాలనీకి చెందిన నిరుపేద అనారోగ్య బాధితుడు పి. నాగరాజుకు వైద్య చికిత్స నిమిత్తం రూ.3 లక్షల విలువైన






ఎల్‌ఓసీని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందజేశారు. మాజీ కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే, నాగరాజుకు ఎల్‌ఓసీ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో వైద్యం పొందలేని పేద ప్రజలకు సీఎం సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఎల్‌ఓసీ మంజూరుతో మెరుగైన వైద్య చికిత్స పొందే అవకాశం కల్పించిన ఎమ్మెల్యేకు నాగరాజు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు - మహాత్ముడికి ఘన నివాళి

▶▶గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సర్పంచ్ చాట్ల విజయ రవీందర్, ఉప సర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు కోటేశ్వరరావు...



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మొగుళ్లపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షులు టౌన్ క్యాథరాజు



రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మహాత్ముడికి ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ రవీందర్, ఉప సర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి మార్గంలో నడిచి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. గాంధీజీ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డిగ్రీ అధ్యాపకులు గజెల్లి మోహన్ కు డాక్టరేట్.

▶▶బెల్లంపల్లిలో లెక్చరర్ గా యాంకర్ గా, సామాజిక కార్యకర్తగా పేరు....

▶▶రాజస్థాన్ లోని సన్ రైజ్ యూనివర్సిటీ నుంచి....

▶▶ప్రభుత్వ పాలన శాస్త్రం లో ఈ ఘనత...



**బెల్లంపల్లి, నేటిధాత్రి:** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ పాలన శాస్త్రం సబ్జెక్టులో కాంట్రాక్టర్ లెక్చరర్ గా పనిచేస్తున్న గజెల్లి మోహన్ పిహెచ్డి పూర్తిచేసి డాక్టర్ రేట్ అవార్డు అందుకున్నారు. రాజస్థాన్లోని సన్రైస్ యూనివర్సిటీలో కొన్ని సంవత్సరాల క్రితం మోహన్ పిహెచ్డి సీటులో జాయిన్ అయ్యారు. ఆ విశ్వవిద్యాలయంలోని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్ యోగేంద్ర కుమార్ పర్యవేక్షణలో పరిపాలన నైతికత పరిపాలన నిర్ణయీకరణలో నైతికత పాత్ర-పరిశీలన అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ పరిశోధన గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించగా. పలువురు ప్రొఫెసర్లు డాక్టరేట్ ప్రదానానికి సూచన చేశారు. దీంతో గురువారం రాజస్థాన్లోని సన్రైస్ యూనివర్సిటీలో ఎక్స్టర్నల్ ఎక్స్పర్ట్ డాక్టర్ గీతా యాదవ్ ఆధ్వర్యంలో ఓపెన్ వైవా నిర్వహించారు. మోహన్ వెల్లడించిన పరిశోధన అంశాలు సంతృప్తికరంగా ఉండడంతో ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేశారు. పీజీలో గోల్డ్ మెడల్ బెల్లంపల్లి పట్టణంలోని బాబు క్యాంప్ బస్తీకి చెందిన గజెల్లి బుచ్చమ్మ-రామయ్య (సింగరేణి రిటైర్డ్) దంపతులకు జన్మించిన మోహన్ బెల్లంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హై స్కూల్ ఇంటర్మీడియట్ చదివారు. డిగ్రీని వరంగల్ ఎల్బీ కళాశాలలో చదివారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ నిర్మల్ పీజీ సెంటర్లో ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ చదివి యూనివర్సిటీ సెకండ్ ర్యాంకు తో పాటు గోల్డ్ మెడల్ సాధించారు. ఇలా ఉన్నత విద్యను ఉన్నతంగా చదివిన ఆయనకు ఆయా సందర్భాలలో దక్కిన ప్రశంసలు ఎన్నో. ఆయన కుటుంబంలో భార్య పిల్లలు కూడా విద్యా, ఉద్యోగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారు. భార్య విజయలక్ష్మి బెల్లంపల్లిలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్. పిల్లలు వంశీకృష్ణ ఎమ్మెస్(యూఎస్ఏ). మణికంఠ గ్రాడ్యుకేషన్ కంప్లీటెడ్. రెండున్నర దశాబ్దాల వృత్తి జీవితం. బెల్లంపల్లిలోని మంజీర జూనియర్ కళాశాలలో, ప్రగతి జూనియర్ కళాశాలలో, హారతి జూనియర్ కళాశాలలో గజల్ మోహన్ లెక్చరర్గా విధులు నిర్వహించారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెక్చరర్ గా 2001 నుంచి నేటి వరకు 25 సంవత్సరాలుగా అధ్యాపకుడిగా పని చేస్తున్నారు. ఈ క్రమంలో కళాశాల పరంగా ఎన్నో బాధ్యతలు నిర్వర్తించారు. నిర్వర్తిస్తున్నారు. సామాజిక సేవలోనూ ముందు. డిగ్రీ చదువుతున్నప్పటి నుండి సామాజిక సేవ చేయాలనే సంకల్పంతో మోహన్ అనేక సంక్షేమ కార్యక్రమాల్లో, సామాజిక సేవలో పాల్గొన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేసినందుకు గాను బెస్ట్ యువజన అవార్డు బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు రాష్ట్ర గవర్నర్ యాప్త అవార్డు బెస్ట్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అవార్డ్ బెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు లతో పాటు జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయిలో అనేక సంస్థలచే అనేక అవార్డులను పొందారు. జన విజ్ఞాన వేదిక, లోక్సత్తా, తెలంగాణ విద్యావంతుల వేదిక మొదలైన సంఘాలలో సేవలు అందించారు. ఎన్నికల నిఘా వేదిక, సంఘమిత్ర యూత్ క్లబ్, జ్ఞానమిత్ర గ్రంథాలయం మొదలైన వాటిలోనూ భాగస్వామ్యమయ్యారు గజెల్లి మోహన్ కు అత్యున్నత డిగ్రీ పిహెచ్డి డాక్టరేట్ రావడం పై అభినందనలు వెల్లువెత్తాయి. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తో పాటు కళాశాలలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది. విద్యార్థినీ, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, వివిధ సేవా సంఘాల ప్రతినిధులు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా గజెల్లి మోహన్ మాట్లాడుతూ, పిహెచ్డి పట్టా సాధించడం ఆనందంగా ఉందని అన్నారు. డాక్టరేట్ పొందడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

▶▶మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎస్పీ డా. శబరీష్, ఐ.పి.ఎస్....



**మహబూబాబాద్, నేటిధాత్రి:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మహబూబాబాద్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా. శబరీష్, పి., ఐ.పి.ఎస్. ముఖ్య అతిథిగా విచ్చేసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ అందించిన సేవలను, అహింస, సత్యం, శాంతి వంటి ఆయన అమూల్యమైన సిద్ధాంతాలను స్మరించుకున్నారు. గాంధీజీ ఆశయాలు నేటి ఆధునిక పోలీసు వ్యవస్థకు ఎంతో మార్గదర్శకమని ఆయన పేర్కొన్నారు. ప్రతి పోలీసు సిబ్బంది గాంధీజీ జీవితం నుండి స్ఫూర్తి పొంది, ప్రజలకు అందుబాటులో ఉంటూ నిబద్ధతతో, పారదర్శకతతో విధులు నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, మత సామరస్యం మరియు ప్రజా రక్షణ కోసం పోలీసులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎస్పీ సూచించారు. ప్రతి పౌరుడి హక్కులను గౌరవిస్తూ, సామాజిక న్యాయం మరియు సమానత్వం అనే గాంధీయ సూత్రాలకు అనుగుణంగా ప్రజలతో మమేకం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి, ఆర్.ఐలు భాస్కర్, నాగేశ్వరరావు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



▶▶గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు.. ప్రజలకు పండ్ల పంపిణీ...

**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** యాదగిరిగుట్ట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రజలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పోషించిన పాత్రను స్మరించుకున్నారు. స్వాతంత్ర్య పోరాటానికి ముందు గాంధీజీ స్వదేశీ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ, విదేశీ వస్త్రాల బహిష్కరణకు పిలుపునిచ్చి ప్రజల్లో జాతీయ భావాన్ని, స్వావలంబన స్ఫూర్తిని నింపారు. ఉప్పు సత్యాగ్రహం వంటి ఉద్యమాల ద్వారా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చారు. సత్యం, అహింస మార్గాల్లో స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు నడిపించి ప్రజల్లో చైతన్యాన్ని రగిలించారు. గాంధీజీ ఆశయాలు, స్వదేశీ స్ఫూర్తి నేటి తరానికి కూడా ఆదర్శప్రాయమని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు లింగ సత్యనారాయణ గుప్త, కార్యదర్శి కూరెల్లి రమేష్ గుప్త, గార్లపాటి వెంకటేష్ గుప్త, యాదగిరిగుట్ట నిత్య అన్నదాన సత్రం నాయకులు పట్టణ మాజీ అధ్యక్షులు శివకుమార్ గుప్త, ఆర్యవైశ్య సంఘం నాయకులు రంగ సత్యనారాయణ గుప్త, శివ నాగేందర్ గుప్త, నంగునూరు బాలరాజు గుప్త, బెలిదే అశోక్ గుప్త, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి నాగరాజు గుప్త, బెలిదే భాస్కర్ భాస్కర్ గుప్తా, ఎలకంటి మోహన్ గుప్త, లెంకలపల్లి శ్రీనివాస్ గుప్త, బాలేష్ గుప్త, పోకల రాము గుప్త, పోకల లక్ష్మీనారాయణ గుప్త, లింగ సంతోష్ గుప్త, పంతంగి శేఖర్ గుప్తా, గాజుల శీను గుప్త, పి. నరేష్ గుప్త, పొద్దుటూరు వేణుగోపాల్‌తో పాటు పలు రాజకీయ పార్టీల ఆర్యవైశ్య నాయకులు, పెద్ద సంఖ్యలో పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## కుంకుమేశ్వర స్వామి ఆలయ నూతన పాలకవర్గానికి సన్మానం



**పరకాల, నేటిధాత్రి:** పరకాల పట్టణంలోని కుంకుమేశ్వర స్వామి ఆలయ నూతన పాలకవర్గాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.పగడాల కాళీ ప్రసాద్ రావు ఘనంగా సత్కరించారు.నూతన చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావుతో పాటు పాలకవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా.పగడాల కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు.భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయ ఆధ్యాత్మిక ప్రాశస్త్యాన్ని మరింత పెంపొందించేలా పాలకవర్గం పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్,మున్సిపల్ కౌన్సిలర్లు కుక్కల విజయకుమార్,ఆకుల లావణ్య శ్రీధర్,హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి.జయంతి లాల్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి,జిల్లా కోశాధికారి ఎర్రం రామన్న,పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి,బీజేపీ నాయకులు మేకల రాజా వీరు,మార్త రాజభద్రయ్య,బాసాని సోమరాజు,సాదా మధుకర్,ముత్యాల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పట్టభద్రులు మళ్లీ ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోండి

▶▶పేదల రాజ్యాధికార సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు సామ ల భాస్కర్

▶▶ఓటు హక్కుతోనే ప్రశ్నించే గొంతుకు బలం.




**శాయంపేట, నేటిధాత్రి:** నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునే అర్హులైన పట్టభద్రులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని ఓటర్ల జాబితా కొత్తగా రూపొందిస్తున్న నేపథ్యంలో గతంలో ఓటు ఉన్నవారు సైతం ఫారం-18 ద్వారా మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిందేనని పేదల రాజ్యాధి కార సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు సూచించారు. అర్హులైన పట్టభద్రులు అందరూ నవంబర్ 6 లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. యువత ఓటు నమోదు ప్రాధాన్యత తెలుసుకొని తమ కుటుంబ సభ్యులు స్నేహితులు పరిచయస్తులతో అర్హులైన పట్టభద్రులకు అవగాహన కల్పించాలని కోరారు. పట్టభద్రుల సమస్యలన్నింటికీ ఓటు నమోదు ప్రక్రియ ప్రోత్సహిస్తే ప్రజాస్వామ్య ప్రక్రియ మరింత బలోపేతం అవుతుందని అన్నారు

## ఎమ్మెల్యే జీఎస్ఆర్ కు వినతి పత్రం ఇచ్చిన జర్నలిస్టు నాయకులు

▶▶జర్నలిస్టుల డిమాండ్ల దినంగా గాంధీ జయంతి....



**భూపాలపల్లి, నేటిధాత్రి:** ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) కార్యవర్గ సమావేశం నిర్ణయం, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గాంధీ జయంతిని జర్నలిస్టుల డిమాండ్ల దినంగా శుక్రవారం పాటించారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్‌కాలనీలో గాంధీ విగ్రహానికి యూనియన్ నాయకులు, జర్నలిస్టులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసన తెలిపి, రాష్ట్రపతికి రాసిన వినతిపత్రాన్ని టీయూడబ్ల్యూజే-ఐజేయూ జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సమంతుల శ్యామ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు అందజేసి రాష్ట్రపతికి పంపించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, పాత్రికేయులు, మీడియా సంస్థల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. జర్నలిస్టులకు చట్టపరమైన రక్షణ కల్పించడంతో పాటు మీడియా ఉద్యోగుల కోసం కొత్త వేతన మండలిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఇళ్ల సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అందించి నగదు రహిత వైద్య చికిత్స సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యుడు సామల శ్రీనివాస్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్, చిట్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఐలయ్య, పుల్ల రవీందర్, సుబ్రహ్మణ్యస్వామి, సుధాకర్, రవి, కాత్రేవుల ఐలయ్య, శీలపాక ప్రణీత్‌కుమార్, నేరెళ్ల ఓదెలు, గుర్రం తిరుపతి, కట్కూరి రాజు, జీడి సురేష్, మాసు కుమార్, మైదం మహేష్, మ్యాదరి సునీల్, గొర్రె అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..

### నివాళులర్పించిన యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ అజీమ్



**కోదాడ, నేటిధాత్రి:** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు అబ్దుల్ అజీమ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి గాంధీజీ చేసిన సేవలను ఆయన హింస మార్గాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర, నడిగూడెం మండల అధ్యక్షులు గుండు మహేందర్, మునగాల మండల అధ్యక్షులు తక్కెళ్ళపాటి సాయి, కోదాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తెలుగు నరేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ఎం. అంజి, ఎస్కే. పాషా, ప్రతి ముఖ్య నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం



▶▶యాదగిరిగుట్ట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు...

**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, గౌరవ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు మహాత్మా గాంధీ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి మార్గాలను అనుసరించి దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి మహాత్మా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత, సామాజిక సమానత్వం, ప్రజాసేవ వంటి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ప్రజలకు సందేశం ఇచ్చారు. మహాత్మా గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు పారదర్శకమైన, బాధ్యతాయుతమైన పాలన అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. గాంధీజీ బోధనలు నేటి తరానికి కూడా మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.

## కమ్యూనిటీ లెర్నింగ్ సెంటర్ ప్రారంభోత్సవం



▶▶ఆధార్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు తోలెం రమేష్...

**కరకగూడెం, నేటిధాత్రి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెంమండల కేంద్రంలోని అశ్వాపురంపాడు గ్రామంలో శ్రీనివాస్ కీర్తి, శ్యామ్ మోహన్ సహకారంతో ఆధార్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు తోలెం రమేష్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ లెర్నింగ్ సెంటర్ పాఠశాలను గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక సర్పంచ్ పోలెబోయిన సుజాత తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు మాట్లాడుతూ విద్యార్థులు మంచి భవిష్యత్తుకు ఎదగాలంటే తొలిమెట్టు విద్య అని, ప్రతి చిన్నారి మంచి నడవడికతో చదువుకొని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఒక పిల్లవాడిని కూడా చదువుకు దూరం చేయకూడదని ఆదివాసి పిల్లల కోసం మా సంస్థ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఆయన అన్నారు. నేటి విద్య రేపటి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మా పిల్లలకు ఇంత మంచి చక్కటి అవకాశం కల్పిస్తున్న ఆధార్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రమేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, మా పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇంత మంచి కార్యక్రమం చేస్తున్నారు అందువలన మా వంతుగా ప్రతిరోజు మా పిల్లలను పాఠశాలకు పంపిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల ఆదివాసి సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు గొగ్గలి. క్రిష్ణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, స్వచ్ఛంద సంస్థ వాలెంటర్స్ ఇర్ప.ప్రకాష్, బట్టా.బిక్షపతి, పాఠశాల విద్యా వాలెంటర్ ఊకే.నాగమణి, సారయ్య, గ్రామస్థులు చందు, సుధీర్, కెశ్వరావు,కన్ను,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పోచారం బాల్య వివాహ రహిత గ్రామపంచాయతీ



గాంధీ జయంతి గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం

**పరకాల, నేటిధాత్రి:** గాంధీ జయంతి సందర్భంగా పోచారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.గ్రామంలో బాల్య వివాహాల నివారణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించి,పోచారం గ్రామపంచాయతీని బాల్య వివాహ రహిత గ్రామపంచాయతీగా ప్రకటిస్తూ సర్పంచ్ పంతల మధుకర్,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,వార్డు సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.గత ఐదేళ్లుగా,ముఖ్యంగా 2025 జనవరి 1 నుంచి ఇప్పటివరకు గ్రామపంచాయతీలో ఒక్క బాల్య వివాహం కూడా నమోదుకాలేదని అధికారులు తెలిపారు.బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై మహిళా శిశు సంక్షేమ శాఖ,స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.గోడ పోస్టర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.బాలల సంక్షేమంకోసం గ్రామ బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసి,బాల్య వివాహాల నివారణకు చర్యలు చేపడుతున్నారు.గ్రామంలో వివాహం జరగనున్న విషయం తెలిసినప్పుడు వధూవరుల వయసును నిర్ధారించిన అనంతరం మాత్రమే వివాహానికి అనుమతి ఇవ్వనున్నట్లు గ్రామపంచాయతీ ప్రతినిధులు తెలిపారు.ఇకముందు కూడా బాల్య వివాహాలు జరగకుండా ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి గ్రామసభ అధ్యక్షుడు,సర్పంచ్ పంతల మధుకర్,గ్రామసభ నోడల్ అధికారి ఏపీవో ఇందిర,ఐసీడీఎస్ నాగారం సెక్టార్ సూపర్‌వైజర్ జంగం రాణి,ఏఈవో, హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి డీసీపీవో ఎస్.ప్రవీణ్‌కుమార్, కౌన్సిలర్ కె.రజిత, ఔట్‌రీచ్ వర్కర్ విజయ్‌కుమార్, శిరీష, అంగన్‌వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, మంజుల, మండల సమాఖ్య అధ్యక్షురాలు శాంత, పుష్పలతతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## గాంధీకి టీడీపీ నేతల నివాళి



**పరకాల, నేటిధాత్రి:** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు.టీడీపీ సీనియర్ నాయకుడు,మాజీ వరంగల్ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి,పరకాల పట్టణ అధ్యక్షుడు శిబిరాల రామన్న ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుల భవనంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధికార ప్రతినిధి దుబాయి సహదేవ్,సీనియర్ నాయకుడు కొత్తపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ 157 జయంతి వేడుకలు

▶▶గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మండల అధ్యక్షుడు ఇక్బాల్ హుస్సేన్



**కరకగూడెం, నేటిధాత్రి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలోని సీతారాంపురం వద్ద ఘనంగా మహాత్మా గాంధీ 157 వ జయంతి సందర్భంగా గాంధీ స్మారక నిధి కరకగూడెం మేనేజర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు నాగబండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు సర్పంచ్ సుజాత గ్రామ పెద్దలు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం మహాత్మా గాంధీ దేశ సేవలను సత్యం అహింస సిద్ధాంతాలను స్మరించుకున్నారు మహాత్మా గాంధీ సత్యం అహింస సిద్ధాంతాలతో దేశ స్వతంత్ర ఉద్యమానికి నాయకత్వం వహించి యువత్ ప్రపంచానికి శాంతి మార్గాన్ని చూశారని అన్నారు ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు చందరత్తమ్మ, వార్డు మెంబర్ గొగ్గలి వేణు, కేశవరావు, సాంబయ్య, యువకులు గ్రామస్తులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి(1) సెంటర్లో ఘనంగా పోషణ మాసోత్సవ వేడుకలు.



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ నెంబర్ వన్ లో టీచర్ చింతల సంధ్యారాణి టి సుజాత ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ తౌటమ్ లక్ష్మీ అత్తయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈరోజు గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్మా గాంధీ చిత్రపాట పటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు అనంతరం సర్పంచ్ పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు ప్రీ స్కూల్ పిల్లలు అంగన్వాడి సెంటర్ ద్వారా అందే పౌష్టికమైన ఆహారాన్ని పొందాలని ఆమె కోరారు. అనంతరం అంగన్వాడి టీచర్ చింతల సంధ్యారాణి మాట్లాడుతూ గర్భిణిగా ఉన్నప్పటి నుండి పిల్లలకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు వెయ్యి రోజుల ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు పోషక విలువలు ఉన్న ఆహారము ప్రతిరోజు తీసుకోవాలని పరిశుభ్రతను పాటిస్తూ ఆరోగ్యకరమైన జీవితాలను సాగించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శనిగరం మొగిలి వేల్పుల లక్ష్మి, ఆయాలు లావణ్య విజయ పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన రాష్ట్ర విద్య పరిశోధన మండలి డైరెక్టర్..



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలంలోని పెద్ద లింగాపూర్ బద్దెనపల్లి మండపల్లి సాంఘిక గురుకులశీ. పాఠశాలలో రాష్ట్ర విద్యా పరిశీలన మండలి. (రాజజు=). ఐ×=జుజూ=. రమేష్ సందర్శించారు. అనంతరం ఆయా పాఠశాలల విద్యార్థుల ప్రతిభ పాఠాలను. పాఠశాల మౌలిక వస్తువులను మధ్యాహ్నం భోజనంలను పరిశీలించారు. విద్యార్థులను పలు ప్రతిభ పై పలుప్రశ్నలు అడిగి వారిని ఉత్తేజపరిచారు. అలాగే ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడడం ప్రధాన ఉపాధ్యాయుల బాధ్యత అని పలు సూచనలు చేస్తూ. పిల్లలందరూ చదువుతోపాటు ఆటపాటలతో పాటు రాణించాలని తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుపై అనేక రకాలకలలు కశీటారని. వారి కలలు నెరవేర్చే విధంగా విద్యార్థులు చదువుతొ పాటు ఆటపాటలలో రాణించాలని ఉన్నత శిఖరాలు అవరో దించాలని పట్టుదలతో ఉన్నత పై చదువులో రాణించాలని తెలియజేస్తూ పిల్లలతోపాటు సంయుక్త భోజనాలు చేశారు ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారులు ప్రభుత్వ అధికారులు విద్యార్థులు తదితరులు ఉన్నారు

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి..



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను జరిపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ 157 వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలు ఘటిస్తూ ఆయన చేసిన సేవలను కొనియాడుతూ. ఆయన పోరాటం సత్యాగ్రహంతోనే మనకు స్వాతంత్రం వచ్చిందని. ఆయన చేసిన సిద్ధాంతాలు. శాంతి అహింస సేవ. చేసిన తరుణంలోనే చేసిన సేవ మార్గం ద్వారా స్వాతంత్రం వచ్చిందని ఆయన సేవలకు అనుగుణంగా ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలన కొనసాగిస్తున్నారని తెలియజేస్తూ. మహాత్మా గాంధీ చేసిన సేవలను ఆశలను నెరవేరుస్తున్నారని ఆయన రాష్ట్రంలోని ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతూ ఆరు గ్యారంటీలె కాకుండా అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిగల రాజు. మాజీ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్. ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగంగౌడ్. లింగాల భూపతి. మచ్చ శ్రీనివాస్. పిషిరీష్ జనరల్ సెక్రెటరీ మహేష్.సుద్దాల శ్రీనివాస్. ఏం సి డైరెక్టర్ తిరుపతిరెడ్డి. సుద్దాల కర్ణాకర్. రాపెల్లి ఆనందం. రమేష్. వాసు. కర్ణాకర్. పరశురాములు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శాయంపేటలో ఘనంగా గాంధీజయంతి వేడుకలు

ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండల కేంద్రం లోని పాత పోలీస్ స్టేషన్ వద్ద జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యరావు మాట్లాడుతూ సత్యం, అహింస అనే ఆయుధాలతో బ్రిటీష్ పాల నపై పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మహ నీయుడు మహాత్మాగాంధీ అనీ కొనియాడారు. గాంధీజీ చూపిన శాంతి మార్గం నేటి సమాజానికి ఎంతో ఆదర్శ నీయమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టు బడి ఉండాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గాంధేయవాద సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి,చిందంరవి, మారేపల్లి రవీందర్, కుసుమ శరత్ బాసని ప్రకాష్ హైదర్ చింతల రవి పాల్, లడేరాజ్ కుమార్ , కొత్తపెల్లి రవీందర్ ,మామిడి పల్లి సాంబయ్య శంకరాచా రి,బూర రమేష్ రాజేందర్, వరదరాజు, కట్టయ్య, , రఫీ, సుదర్శన్ అనిల్ మార్కం దేయ, పత్తి శీను, దిలీప్ బిక్షపతి అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి వేడుకలు ఘనంగా



**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మండలంలోని మహమ్మద్‌పట్నం శివారులో గల శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన విశిష్ట పాత్రను విద్యార్థులకు వివరించారు. సత్యం, అహింస మార్గాలను అనుసరిస్తూ దేశానికి సేవ చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



▶▶కేసముద్రం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో.

▶▶గ్రామ స్వరాజ్యమే గాంధీజీ కల.. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి: మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మున్సిపల్ ఛైర్పర్సన్ సునీతావెంకన్న...

▶▶గాంధీజీ ఆశయాలను నిత్య జీవితంలో ఆచరించడమే ఆయనకు ఇచ్చే నిజమైన గౌరవం: చిలువేరు సమ్మయ్య గౌడ్...

**కేసముద్రం, నేటిధాత్రి:** స్వాతంత్ర్య సమరంలో సత్యం, అహింస అనే ఆయుధాలతో దేశ ప్రజలను ఏకం చేసి, భారతదేశానికి స్వేచ్ఛా స్ఫూర్తిని అందించిన జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను కేసముద్రం మండల కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో స్థానిక నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పోషించిన చారిత్రక పాత్రను, ఆయన అందించిన అమూల్యమైన సేవలను నాయకులు స్మరించుకున్నారు.

**▶▶ప్రజల కోసం రాజకీయాలు.. పదవుల కోసం కాదు: చిలువేరు సమ్మయ్య గౌడ్...** ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ --- "గాంధీజీ దృష్టిలో రాజకీయాలు అంటే పదవులు, అధికారం కావు; అది ప్రజా సేవకు ఒక పరమ పవిత్రమైన సాధనం. సమాజంలో చివరి వరుసలో ఉన్న పేదవాడి కన్నీరు తుడవడమే నిజమైన ప్రజాసేవ అని గాంధీజీ తన జీవితాంతం ఆచరించి చూపారు. సత్యం, అహింస, సేవ అనే మూడు మూలస్తంభాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలి. గాంధీజీ ఆశయాలను కేవలం జయంతి రోజున స్మరించుకోవడంతో సరిపెట్టకుండా, మన నిత్య జీవితంలో ఆచరణలో పెట్టడమే ఆయనకు మనం ఇచ్చే అసలైన నివాళి, గౌరవం" అని పిలుపునిచ్చారు.

**▶▶గ్రామ స్వరాజ్యమే గాంధీజీ స్వప్నం: మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి.....** ముఖ్యఅతిథి, మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ, భారతదేశ ఆత్మ గ్రామాలేనని గాంధీజీ బలంగా విశ్వసించారు. ప్రతి గ్రామం స్వయం సమృద్ధి సాధించి ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. స్థానిక సమస్యలను స్థానిక ప్రజలే పరిష్కరించుకునేలా గ్రామ పంచాయతీలకు పూర్తి అధికారాలు ఉండాలన్నదే గాంధీజీ కల. సమాజంలో అత్యంత వెనుకబడిన చివరి వ్యక్తికి సైతం నిర్ణయాధికారంలో భాగస్వామ్యం లభించినప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థం, సార్థకత చేకూరుతాయి" అని స్పష్టం చేశారు.గాంధీజీ కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదని.. ఆయనొక మహత్తర ఆలోచన, సిద్ధాంతం, నిత్య స్ఫూర్తి అని ఈ సందర్భంగా పలువురు వక్తలు కొనియాడారు. ఆయన చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత, సేవ, గ్రామ స్వరాజ్య మార్గాలు నేటి ఆధునిక సమాజానికి కూడా అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు. పదవులు కోరని పావనమూర్తిగా, కోట్లాది ప్రజల హృదయాలను గెలుచుకున్న మహనీయుడిగా గాంధీజీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు.గాంధీజీని కేవలం విగ్రహాల్లో చూడటం కాకుండా, ఆయన ఆశయాలను మన ఆచరణలో చూపించడమే 157వ జయంతి సందర్భంగా ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవంగా స్పష్టం చేశారు.గుగులోత్ దస్రునాయక్, వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, ఆర్టిఏ మెంబెర్ రావుల మురళీ,కౌన్సిలర్లు తరాల వీరేష్,కిషోర్ నాయక్, భధ్యానాయక్,రాంబాబు,రడం వెంకన్న,రడం శ్రీనివాస్,బానోత్ లక్ష్మి బాలు,కొత్త ప్రభాకర్,ఆయూబ్ ఖాన్,దామరకొండ ప్రవీణ్,సామల నర్సయ్య,ముదిగిరి సాంబయ్య,వోలం రమేష్,వోలం రాజు,వోలం మురళీ,మార్కెట్ డైరెక్టర్ యాదగిరి,మాజీ ఎంపీటీసీ బాలు నాయక్,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, ఎం డి, రఫీ,పోకల శ్రీనివాస్,సుధాకర్,శ్రీహరి,రాజేష్, రాపోలు శ్రీనివాస్,పార్వతి, ప్రభురాని,ధనలక్ష్మి,పాస్టర్ వీరన్న, లక్ష్మన్ నాయక్,మిట్టగడుపుల యాకుబ్,నాగేంద్ర చారి, వెంకన్న గౌడ్,రియాజ్, ముజ్జు, రషీద్ ఇంకా మండలంలోని వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,పార్టీ అభిమానులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## కీర్తిశేషులు యరగాని గాంధీ జ్ఞాపకార్థం

## దేవాలయాలకు రెండు ఎకరాల భూమి విరాళం



**కోదాడ, నేటిధాత్రి:** గుడిబండ గ్రామంలో యరగాని కుటుంబ సభ్యులు తమ ఉదారతను చాటుకున్నారు. శుక్రవారం కీర్తిశేషులు యరగాని గాంధీ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సమాజసేవలో భాగస్వాములవుతూ తమకు ఉన్న రెండు ఎకరాల భూమిని గ్రామ దేవాలయాలకు విరాళంగా అందజేశారు. యరగాని గాంధీ ధర్మపత్ని సులోచన వారి కుమారులు రామయ్య, లు కలిసి ఈ భూ విరాళాన్ని ప్రకటించారు. తమకున్న రెండు ఎకరాల భూమిలో ఒక ఎకరం భూమిని గుడిబండ గ్రామ శ్రీ సీతారామస్వామి దేవాలయానికి, అలాగే మరొక ఎకరం భూమిని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి కేటాయిస్తూ దాన పత్రాలను అందజేశారు. గ్రామ దైవాల సేవాకార్యక్రమాలకు , దేవాలయాల అభివృద్ధికి ఈ భూమిని ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. తమ తండ్రి/భర్త జ్ఞాపకార్థం గుడిబండ గ్రామ ప్రజల ఆరాధ్య దైవాలకు ఈ భూమిని సమర్పించడం తమకు ఎంతో తృప్తిని ఇచ్చిందని కుటుంబ సభ్యులు తెలిపారు. దైవకార్యం కోసం అంతటి విలువైన భూమిని విరాళంగా ఇచ్చిన యరగాని సులోచన రామయ్య కుటుంబ సభ్యులు రమేష్ లను గ్రామ పెద్దలు భక్తులు మరియు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు వంగవీటి రామారావు, ఎక్స్ డి సి సి చైర్మన్ పాండురంగారావు, నల్లగొండ ఎస్సీ శ్రీనివాసరావు, కోదాడ పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, మరియు సీతారామాంజనేయ స్వామి కమిటీ అధ్యక్షులు యరగాని లక్ష్మయ్య, సర్పంచ్ మందుల నాగయ్య, తూమాటి నాగిరెడ్డి, ఇర్ల నరసింహారెడ్డి, చింత మాధవరెడ్డి, ఆత్కూరి రాంబాబు, ఓరుగంటి రాధాకృష్ణారెడ్డి, కుక్కడపు సైదులు , చింత వెంకటరెడ్డి, బెజవాడ నర్సిరెడ్డి, కుక్కడపు నాగరాజు, పులి రాజా, పులిగామయ్య, ఎండి హసన్ అలీ, సిద్దయ్య గ్రామస్తులు పెద్దలు తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## సంపత్ కుటుంబానికి బాల్యమిత్రుల ఆర్థిక సాయం



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** తమ తో విద్యనభ్యసించిన బాల్యమిత్రుడు కలువల సంపత్ కుటుంబానికి 1992--93సం॥ రామకృష్ణాపూర్ బాల్యమిత్రబృందం అండగా నిలిచింది. మిత్రబృందం సేకరించిన విరాళానికి ట్రస్టు సహకారాన్ని జోడించి రూ.50 వేల ఆర్థిక సాయాన్ని సంపత్ సతీమణి కలువల ప్రియా, కుమారుడు ప్రత్యేక్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడెప్పు కృష్ణమూర్తి, గండి సతీష్, ఉప్పు చంద్రమౌళి, నల్లాల లక్ష్మీనారాయణ, సాయిని తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సంపత్ తమ మధ్య లేకపోయినా ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని మిత్రులు తెలిపారు. బాల్యంలో ఏర్పడిన స్నేహబంధం కాలంతో చెదరదని, మిత్రుడు దూరమైనా అతని కుటుంబానికి అండగా నిలవడం ద్వారా ఆ బంధాన్ని కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు. ఆపదలో ఉన్న మిత్ర కుటుంబానికి చేయూతనందించిన ఈ కార్యక్రమం స్నేహానికి, మానవత్వానికి ప్రతీకగా నిలిచింది. సంపత్ ఆత్మకు శాంతి చేకూరాలని మిత్రులు ప్రార్థించారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



▶▶గాంధీ చూపిన సత్యం,అహింసా మార్గాలు ఆచరణీయం

▶▶జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య

**మంచిర్యాల, నేటిధాత్రి:** జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం,అహింస,శాంతి మార్గాలు నేటి సమాజానికి ఆచరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు.మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకలకు ఆయన హాజరయ్యారు.జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్,వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పి.చంద్రయ్య మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. సత్యం,అహింస,శాంతి, సత్యాగ్రహం వంటి సిద్ధాంతాలను అనుసరించి స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపారని పేర్కొన్నారు.గాంధీజీ చూపిన అహింసా మార్గం,సత్యనిష్ఠ, నిరాడంబర జీవనం,దేశసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని అన్నారు.సమాజంలో శాంతి, సామరస్యం,సోదరభావం పెంపొందించడంతో పాటు ప్రజాసేవలో నిజాయితీ, బాధ్యత,పారదర్శకత వంటి విలువలను పాటించాలని సూచించారు.గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన,సమానత్వం కలిగిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కుల కోసం గాంధీ విగ్రహం వద్ద నిరసన.

▶▶ఆరు డిమాండ్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలి...



**మెట్‌పల్లి, నేటిధాత్రి:** టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి. జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేత జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారిలు డిమాండ్ చేశారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు గాంధీ జయంతి సందర్భంగా జగిత్యాల మంచినీళ్ల బావి వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏ ఓ కిషన్ కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారిలు మాట్లాడుతూ.. బెంగళూరులో జరిగిన ఐజేయూ కార్యవర్గ సమావేశంలో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని సమావేశం ఆందోళన వ్యక్తం చేసిందన్నారు. మీడియా రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మీడియా సిబ్బందికి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, రద్దు చేసిన చట్టాల స్థానంలో జర్నలిస్టుల చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను పరిరక్షించడంతో పాటు మీడియా కార్మికుల సామాజిక, ఆర్థిక భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. నిలిపి వేసిన రైల్వే పాసులు పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న నిర్మాణాత్మక, చట్టపరమైన సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న తరహాలో హెల్త్ కార్డులు మంజూరు చేసి క్యాష్‌లెస్ వైద్య చికిత్స అందించాలని టీయూడబ్ల్యూజే నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, డిజిటల్ మీడియా కమిటీ సభ్యులు టీవీ సూర్యం, దాడుల కమిటీ సభ్యుడు ఆదిల్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, అల్లే రాము, హైదర్, రమణారెడ్డి, జిల్లా కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సంయుక్త కార్యదర్శులు చంద్రశేఖర్, రాజకుమార్, నరేష్, జగిత్యాల, మెట్పల్లి, కోరుట్ల, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, రాయికల్, ధర్మపురి, కొడిమ్యాల, గొల్లపెల్లి, మల్యాల, సారంగాపూర్, బీర్పూర్ మండలాల ప్రెస్ క్లబ్ బాధ్యులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, శశిధర్, బూరం సంజీవ్, అజీమ్, వినోద్, మల్లేశం, గోపి, వరప్రసాద్, గంగ మల్లయ్య, రాజకుమార్, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరీష్, నరేష్, సాజిద్ పాషా, గౌస్, శంకర్ గౌడ్, మనోజ్, యూనియన్ సీనియర్ నాయకులు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ.



**కల్వకుర్తి, నేటిధాత్రి:** కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డితదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేసి విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి చుట్టుపక్కల గ్రామాలతో పాటు పట్టణంలోని ఆర్యవైశ్యులు, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం

పుర చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి...



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి మున్సిపల్ చైర్పర్సన్ గొడిశెల సంధ్యారాణి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం గాంధీజీ దేశానికి చేసిన సేవలను, ఆయన పాటించిన సత్యం, అహింస, శాంతి సిద్ధాంతాలను స్మరించుకున్నారు. ప్రజాసేవలో గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌టిఐ కమిటీ సభ్యుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నేటిధాత్రి:** సమాచార హక్కు చట్టం--2005ను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం,సమాచార హక్కు చట్టం అమలుకు సంబంధించి జిల్లా స్థాయిలో సమన్వయం, పర్యవేక్షణ,అమలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీలో ఇద్దరు ఆర్‌టిఐ కార్యకర్తలను నామినేషన్ రోటేషన్ పద్ధతిలో సభ్యులుగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాకు చెందిన ఆసక్తి, అర్హత కలిగిన ఆర్‌టిఐ కార్యకర్తలు జిల్లా స్థాయి సమన్వయ కమిటీలో సభ్యులుగా సేవలందించేందుకు తమ దరఖాస్తులను ప్రజా సమాచార అధికారి / జిల్లా రెవెన్యూ అధికారి,జిల్లా కలెక్టర్ కార్యాలయం,మంచిర్యాలలో ఈ నెల 6వ తేదీ లోగా వ్యక్తిగతంగా సమర్పించవలసి ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాలు,సూచనలకు అనుగుణంగా ఇద్దరు ఆర్‌టిఐ కార్యకర్తలను కమిటీ సభ్యులుగా నామినేట్ చేయడం జరుగుతుందని,జిల్లాలోని ఆర్‌టిఐ కార్యకర్తలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నిర్ణీత గడువులోగా తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రికి లేఖలు

▶▶పోస్ట్ కార్డు ఉద్యమానికి అనూహ్య స్పందన...

▶▶భారీ సంఖ్యలో తరలివచ్చిన జర్నలిస్టులు...



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించిన పోస్ట్ కార్డు ఉద్యమానికి రంగారెడ్డి జిల్లాలో అనూహ్య స్పందన లభించింది. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు కూడా క్యాస్ లెస్ హెల్త్ కార్డులు అమలు చేయాలనే డిమాండ్ తో యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారభించారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని శేరిలింగంపల్లి గుల్మోహర్ పార్క్ పోస్ట్ ఆఫీస్ వద్ద జర్నలిస్టులు పోస్ట్ కార్డు ఉద్యమం ప్రారంభించారు. కార్యక్రమంలో యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విఠల్ రెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉప్పరి రమేష్ సాగర్, ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గంట్ల రాజిరెడ్డిలు పాల్గొని జర్నలిస్టుల సమస్యలపై ముఖ్యమంత్రికి పోస్టు కార్డులు రాశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన జర్నలిస్టులకు స్వరాష్ట్రంలో అన్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. హెల్త్ కార్డుల విషయంలోనే కాకుండా ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్ ల మంజూరిలో కూడ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల క్యాస్ లెస్ హెల్త్ కార్డుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వందలాదిమంది పోస్ట్ కార్డులు రాశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సతీష్ ముదిరాజ్, రాజు సాగర్, జే. కృష్ణ, మహేష్ కుమార్, శివ ముదిరాజ్, పరమేష్, శ్రీకాంత్, కృష్ణ, పులి అశోక్, దేవేందర్, మల్లేష్ కుమార్, కొమురయ్య, కృష్ణ, శ్రీనివాస్, సీతారాం, రవి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆశయాలే ప్రజాస్వామ్యానికి స్ఫూర్తి

▶▶కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్...



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియం వద్ద కాంగ్రెస్ నాయకులు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి, సమానత్వం, సోదరభావం కోసం గాంధీజీ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ూ×= ప్రక్రియలో అర్హులైన ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా చూడాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అవసరమైతే ఉద్యమం చేపడతామని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పల్లె రాజు,కౌన్సిలర్లు కూతురు ప్రభాకర్, గుర్రం శ్రీనివాస్, దాముక శిరీష, రమేష్ ,యాకుబ్ అలీ, బత్తుల వేణు,ఏల్పుల సత్యనారాయణ, నక్క శ్రీనివాస్, బత్తుల శ్రీనివాస్, బొద్దుల ప్రేమ్ సాగర్, ఎర్రబెల్లి రాజేష్, గోపు రాజం, మేకల సురేందర్, మహిళా నాయకురాళ్లు కొలిపాక దీప, దాసరి లక్ష్మి, శనిగారపు అనూష తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్‌నగర్ కాలనీ 'ఎ' బ్లాక్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

▶▶గాంధీజీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు...

▶▶మహాత్ముని చిత్రపటానికి నివాళులర్పించిన కాలనీవాసులు ...

▶▶ముఖ్య అతిథిగా హాజరైన బలరాం యాదవ్ ....



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని శ్రీరామ్‌నగర్ కాలనీ 'ఎ' బ్లాక్‌లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను కాలనీవాసులు గురువారం అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన వహించిన నాయకత్వ పటిమను, దేశానికి అందించిన అమూల్యమైన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బలరాం యాదవ్ హాజరై, గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "సత్యం, అహింస, శాంతి అనే ఆయుధాలతో ప్రపంచంలోనే అతిపెద్ద బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మహనీయుడు మహాత్మా గాంధీ. ఆయన చూపిన సత్యం, అహింసా మార్గాలు కేవలం నాటి స్వాతంత్ర్య పోరాటానికే పరిమితం కాకుండా, నేటి సమాజానికి కూడా ఎంతో మార్గదర్శకంగా నిలుస్తాయి. సమాజంలో ఐక్యత, సోదరభావం, శాంతి నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి. మహాత్ముని ఆశయాలను కేవలం స్మరించుకోవడమే కాకుండా, మన నిజ జీవితంలో ఆచరణలో పెట్టడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ.. నేటి యువత గాంధీజీ జీవిత చరిత్రను, ఆయన సాధించిన విజయాలను లోతుగా అధ్యయనం చేయాలని సూచించారు. దేశాభివృద్ధిలో యువత భాగస్వాములై ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో కాలనీ ప్రతినిధులు రాజమౌళి రావు, సోమయ్య, వెంకటేశ్వర్లు, దామోదర్ రావు, వెంకటయ్య, నగేష్, మాలకొండయ్య, రవీందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ఈరన్న, మహమ్మద్, నాగరాజు, అశోక్, కేదార్, సాయి, సత్యనారాయణ, ప్రేమ్, సాయి చరణ్, బిట్టు, తరుణ్, తిరుమల తదితరులతో పాటు కాలనీ పురుషులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## దళితులపై అగ్రవర్ణ పెత్తందార్ల దాడులను అరికట్టాలి

▶▶ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ..

▶▶ఎంఎస్పీ మండల అధ్యక్షులు మాడుగుల వీరయ్య మాదిగ...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** టేకుమట్ల మండలం కుందనపెల్లి గ్రామం ఎస్సీ మాదిగలు గత 30 సంవత్సరాలుగా అసైన్డ్ ల్యాండ్ భూములను దున్నుకొని జీవనం సాగిస్తున్నారు దాన్ని జీర్ణించుకోలేని కొంతమంది అగ్రవర్ణాలు ఎస్సీ మాదిగలు దున్నుతున్నటువంటి భూమి పైకి ఎడ్ల నాగండ్లు గట్టి వారు వేసుకున్నటువంటి పంటను నష్టం చేయడం జరిగింది . అంతేకాకుండా వారు ఇదెక్కడి అన్యాయమని అడగగా వారిని కులం పేరుతో దూషిస్తూ వారిపై చేతులతో నెట్టి వేయడం జరిగింది దీనికి కారకులైన అగ్రవర్ణాలను వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ పక్షాన డిమాండ్ చేస్తా ఉన్నాం అదేవిధంగా కుందనపెల్లి గ్రామానికి చెందిన అసైన్ ల్యాండ్ భూమి గత కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో దళితులకు ఇచ్చిందని అట్టి భూమిని దళితులకే చెందే విధంగా స్థానిక ఎమ్మార్వో చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కోశాధికారి మచ్చ పైడి మాదిగ,అరకొండ రాజయ్య,ప్రారంద రాజు మాడుగుల రాజకొరయ్య, అరకొండ సదయ్య, నక్క స్వరూప, మాడుగుల కొమురమ్మ, మాడుగుల ప్రకాష్, చింతల స్వరూప, మాడుగుల శంకర్, మాడుగుల స్వామి తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛతతోనే ఆరోగ్యకర సమాజం



▶▶గాంధీ జయంతి సందర్భంగా ప్రత్యేక గ్రామసభలు..

▶▶అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య...

**జైపూర్, నేటిధాత్రి:** మహాత్మా గాంధీ జయంతి, స్వచ్ఛ భారత్ దివస్ సందర్భంగా 'స్వచ్ఛతే సేవ' కార్యక్రమంలో భాగంగా జైపూర్ మండలంలోని టేకుమట్ల, వేలాల గ్రామపంచాయతీలలో శుక్రవారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య హాజరయ్యారు. తొలుత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న స్వచ్ఛ భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాలను పరిశుభ్రంగా, పారిశుద్ధ్యంతో ఉంచేందుకు ప్రజలు స్వచ్ఛత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. అనంతరం గ్రామసభలో వీబీజీ రామ్‌జీ కార్యక్రమంపై చర్చించి, గ్రామాల్లో ఇప్పటికే పూర్తయిన పనులు, ప్రస్తుతం కొనసాగుతున్న పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై సమీక్ష నిర్వహించారు. బాల్య వివాహాల నిర్మూలనకు సంబంధించి గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ చిన్నారులతో మాట్లాడి, వారికి అందుతున్న సౌకర్యాలు, కేంద్రంలో నిర్వహిస్తున్న కార్యకలాపాలను పరిశీలించారు. అనంతరం 'ఏక్ పేడ్ మాకే నామ్' కార్యక్రమంలో భాగంగా అమ్మ పేరుతో మొక్కను నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. అనంతరం వేలాల గ్రామపంచాయతీలోని పుష్కర ఘాట్‌ను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం వేలాల గట్టు మల్లస్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం డీఈ కిరణ్, డీఈఈ సురేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపురావు, పంచాయతీరాజ్ శాఖ సహాయ ఇంజనీర్ బి.రాజ్‌కుమార్, సర్పంచులు బల్ల వెంకటేష్, దేగ స్వప్న నగేష్, ఉపసర్పంచులు గోనె ప్రవీణ్, సుందిళ్ల రాజలింగు, గ్రామస్థాయి అధికారులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్థులు పాల్గొన్నారు. హెడ్‌లైన్‌గా "స్వచ్ఛతతోనే ఆరోగ్యకర సమాజం" పెట్టడం బాగుంటుంది. గాంధీ జయంతి, స్వచ్ఛత కార్యక్రమం రెండింటి ఉద్దేశాన్ని ఒకేసారి ప్రతిబింబిస్తుంది. కార్యక్రమంలో భాగంగా అమ్మ పేరుతో మొక్కను నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. అనంతరం వేలాల గ్రామపంచాయతీలోని పుష్కర ఘాట్‌ను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం వేలాల గట్టు మల్లస్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం డీఈ కిరణ్, డీఈఈ సురేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపురావు, పంచాయతీరాజ్ శాఖ సహాయ ఇంజనీర్ బి.రాజ్‌కుమార్, సర్పంచులు బల్ల వెంకటేష్, దేగ స్వప్న నగేష్, ఉపసర్పంచులు గోనె ప్రవీణ్, సుందిళ్ల రాజలింగు, గ్రామస్థాయి అధికారులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.



**కోదాడ, నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను కోదాడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంటి పులి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్రం తెచ్చిన గొప్ప మహానీయుడని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాజీ ఎడమ కాలువ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒంటి పులి వెంకటేష్ బషీర్ భాయ్ కందుల కోటేశ్వరరావు ఎస్ కే షఫీ కోటిరెడ్డి పాశం సీను వంగూరి గోపి రామినేని శ్రీనివాసరావు నంబూరి సూర్యం కాంపాటి శ్రీనివాస్ గర్నె శ్రీధర్ దండా వీరభద్రం బైజాన్ బాగ్దాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ అజీం యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ లిక్కి మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పమర్శించిన నాగుర్ల



**నడికూడ, నేటిధాత్రి:** మండల కేంద్రానికి చెందిన కౌడగానీ కృష్ణ,,నవీన్ వారి తండ్రి.కీశే. కౌడగాని సాంబయ్య (80). ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుడ్ల మలహాల్ రావు,వాంకే రాజయ్య ,నర్సింగరావు, ప్రభు జూపాక భాస్కర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కౌన్సిలర్లు, అర్బన్ మహిళా నాయకులు, అర్బన్ యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసిన జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** మహాత్మా గాంధీజీ బోధించిన సత్యం, అహింస, శాంతి, సహనం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే జాతిపితకు అందించే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం భూపాలవ ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీజీ అనుసరించిన అహింసా మార్గం ప్రపంచ దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ సమాజంలో శాంతి, సమానత్వం, సోదరభావం పెంపొందించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది గాంధీజీ సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకొని అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. భావితరాలకు గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలను అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వసంతకుమారి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, గిరిజన సంక్షేమ అధికారి నాగసాగర్, గృహనిర్మాణ శాఖ పీడీ శ్రీకాంత్, పశువైద్యశాఖ ఏడీ డాక్టర్ వెంకన్న, ఏఈఏస్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు, హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రత్యేక గ్రామ సభ




**కేసముద్రం, నేటిధాత్రి:** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని వికసిత్ గ్రామ పంచాయతీ ప్లాన్ లో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు గ్రామ సర్పంచ్ చీర వెంకటమ్మ వీరస్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి హరి, టెక్నికల్ అసిస్టెంట్ నరసింహ గౌడ్ కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ పథకం గురించి వివరించారు. గతంలో ఉపాధి హామీ కింద 100 రోజులు పని కల్పించగా ఇప్పుడు కొత్త చట్టం ప్రకారం 125 రోజులకు పెంచినట్లు తెలిపారు. కూలీ డబ్బులు వారానికి ఒకసారి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయని, వ్యవసాయ సీజన్ దృష్ట్యా 60 రోజుల వరకు పనులకు తాత్కాలిక విరామం ఉంటుందని చెప్పారు. ఈ పథకం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో అమలు చేస్తాయని పేర్కొన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తుల కల్పన లక్ష్యంగా 375 రకాల పనులతో కొత్త జాబితా విడుదల చేసిందని తెలిపారు. గతంలో మట్టి పనులకే పరిమితం కాగా ఇప్పుడు రైతుల ప్రయోజనం కోసం కోల్డ్ స్టోరేజీలు, గోదాముల నిర్మాణం, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం షీ-మార్ట్ లు, నూనె గానుగలు, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, అంగన్ వాడీ కేంద్రాలు, గ్రంథాలయం, పాఠశాలలకు అదనపు గదులు, కిచెన్ షెడ్లు, ఇంటింటికి ఇంకుడు గుంతలు, ఊట కుంటల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంచ రాధిక శ్రీను, కారోబార్ కందల రమేష్, వార్డు సభ్యులు సారమ్మ, బుచ్చివీరం శ్రీను, జగన్, అంగన్ వాడీ టీచర్లు రేణుక, సౌందర్య, విజయ, వీఓఏ లు హరిణి, లావణ్య, ఆశా కార్యకర్తలు సరిత, లావణ్య, ఉపాధి హామీ జాబ్ కార్డుదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి తూట్పల్లి రవికుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తూట్పల్లి రవికుమార్ చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ, మహాత్మా గాంధీ సత్యం, అహింస, సత్యాగ్రహ మార్గాల ద్వారా స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపించారని పేర్కొన్నారు. ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటం భారత చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అలాగే మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నిరాడంబర జీవితం, నిజాయితీ, క్రమశిక్షణ, దేశభక్తికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. దేశానికి క్లిష్ట పరిస్థితుల్లో నాయకత్వం వహిస్తూ ప్రజల్లో ధైర్యం, దేశభక్తి నింపిన ఆయన సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గాంధీజీ, శాస్త్రి ఆశయాలను నేటి తరానికి తెలియజేస్తూ వారి విలువలను ఆచరణలో పెట్టాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు దేశ అభివృద్ధి, సమాజ సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి వంటి మహనీయుల జీవితాలు యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, మోర్చా జిల్లా అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రికి ఘనంగా నివాళులర్పించారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నూతన మండల అధ్యక్షులుగా బానోత్ వీరన్న నాయక్

▶▶కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా శుభాకాంక్షల వెల్లువ.



**కేసముద్రం, నేటిధాత్రి:** ఈ సందర్భంగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ్ రెడ్డి, కేసముద్రం మున్సిపల్ చైర్‌పర్సన్ బానోత్ సునీత వెంకన్న, మరియు పీసీసీ సభ్యులు గూగులోత్ దసురు నాయక్ వీరన్న నాయక్‌ను శాలువాతో సత్కరించి,అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వీరన్న నాయక్ నాయకత్వంలో మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, గిరిజనుల సమస్యల పరిష్కారానికి ఆయన నిరంతరం కృషి చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని నమ్మకాన్ని వ్యక్తపరిచారు.

**పాల్గొన్న ముఖ్య నాయకులు:** ఈ అభినందన కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఎండి అయు ఖాన్, కౌన్సిలర్ ధారావత్ కిషోర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ భద్య, రాంబాబు, ఓలం రాజు, మాజీ ఉపసర్పంచ్ ఎండి రఫీ, పార్వతి, శ్రీరామ్ కిరణ్, ముజ్జు షేక్, పట్టణ మైనారిటీ అధ్యక్షులు ఎండి రషీద్ ఖాన్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండి రియాజ్ ఖాన్, వార్డు మెంబర్ మంగలాల్, ప్రభాకర్, ప్రభురాణి, తుంపిల్లా ఎంకన్న, వాంకుడోత్ రాజా, రాజేష్, రాపోలు శ్రీనివాస్, బానోత్ వీరన్న, బిచ్చ నాయక్, తండ గ్రామ పార్టీ అధ్యక్షులు యాకూబ్, ఉప్పునుంతల శ్రీను, తరాల సుధాకర్, సుమన్ నాయక్, తోట సుధాకర్, రవి, యాకూబ్ తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహనీయుల బాటలో పయనిద్దాం! కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**సూర్యాపేట, నేటిధాత్రి:** గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు మహాత్ముని అహింసా మార్గమే జగత్తుకు శరణ్యం భారతదేశ సార్వభౌమాధికారానికి, సాంస్కృతిక వైభవానికి మూలస్తంభాలుగా నిలిచిన మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల ఆదర్శాలు ఎప్పటికీ ఆచరణీయమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటానికి పూలు సమర్పించి,ఘన నివాళులు అర్పించిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ సత్యం, అహింస, సత్యగ్రహం అనే ఆయుధాల ద్వారా గాంధీజీ ప్రపంచానికి చాటిచెప్పారని గుర్తుచేశారు. ఉప్పు సత్యాగ్రహం వంటి చిన్న పిలుపుతో దేశ ప్రజలందరినీ ఏకం చేసిన మహాత్ముని మార్గదర్శకత్వం ఎనలేనిదని కొనియాడారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారానే బలమైన భారత్ సాధ్యమవుతుందన్న గాంధీజీ ఆకాంక్షను నెరవేర్చాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దేశ రక్షణ, ఆహార భద్రతలో రైతులు, సైనికుల పాత్రను గుర్తించి 'జై జవాన్ – జై కిసాన్' నినాదాన్ని ఇచ్చిన మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ధైర్యంతో దేశాన్ని నడిపించిన శాస్త్రి గారి జీవితం నవతరానికి స్ఫూర్తిదాయకమని స్పష్టం చేశారు. ఈ మహానాయకుల ఆదర్శాలను భావితరాలకు అందిస్తూ, వారు చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ రాగి ఉపేందర్ రావు, ఆడిట్ ఆఫీసర్ శ్యామ్సుందర్ ప్రసాద్, డిసిఓ శ్రీరామ్, డిఎం సివిల్ సప్లైస్ శ్రీధర్ రెడ్డి, డిబిసిడిఓ విశాల్, ఏడి ఫిషరీస్ ఆంజనేయ శర్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష జాబ్ మేళా ఏర్పాట్లపై దిశానిర్దేశం

▶▶ఈ నెల 9న భూపాలపల్లి పుష్ప గార్డెన్ లో మెగా జాబ్ మేళా : 300కి పైగా కంపెనీలు హాజరు



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిరుద్యోగ యువతకు బంగారు అవకాశం. జిల్లా కలెక్టర్ మరియు భూపాలపల్లి శాసనసభ్యుల ఆధ్వర్యంలో ఈ నెల 9-10-2026న భూపాలపల్లి పట్టణంలోని పుష్ప గార్డెన్ లో భారీ జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ మేళాను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మొగుళ్లపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మండల టీం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో), ఎంపీఓ, సహాయక ఇంజనీర్, ఎలక్ట్రికల్ శాఖ అధికారి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఏపీఎం ఐకేపీ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న నిరుద్యోగులను గుర్తించి, వారిచే దరఖాస్తులు చేయించాలని పంచాయతీ కార్యదర్శులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గుర్తించిన అభ్యర్థులను తప్పనిసరిగా ఈ నెల 9వ తేదీ ఉదయం 9 గంటలకు భూపాలపల్లిలోని పుష్ప గార్డెన్ కు తీసుకువచ్చేలా చూడాలని సూచించారు. ఈ జాబ్ మేళా విషయాన్ని ప్రతిరోజూ తమ గ్రామపంచాయతీలలో ఉన్న మైకుల ద్వారా, అలాగే టాం టాం ద్వారా ప్రజలకు తెలిసేలా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి అందిన సమాచారం మేరకు.. ఈ జాబ్ మేళాకు 10వ తరగతి నుండి పీజీ వరకు, అలాగే ఐటీఐ నుండి బీటెక్, ఎంటెక్ వరకు చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులు అర్హులు. ఈ మేళాకు 300 పైగా ప్రముఖ కంపెనీలు రానున్నాయి. అభ్యర్థుల విద్యార్హతలకు తగ్గట్టుగా ఆయా కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించేందుకు ఏర్పాట్లు చేశారు. కావున గ్రామాల్లోని నిరుద్యోగులు తమ దరఖాస్తులను తమ గ్రామ పంచాయతీ కార్యదర్శుల ద్వారా గానీ, లేదా ఆన్ లైన్ ద్వారా గానీ సమర్పించాలని కోరారు. ఈ సువర్ణావకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.

# గణపురంలో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు

▶▶గాంధీజీ కలలు కన్నా కలలుగానే మిగిలిపోతున్నాయి మహిళలకు రక్షణ కల్పిద్దాం మన బాధ్యత....

▶▶బాల్యవివాహాలు లేని గ్రామంగా గణపురం ను తీర్చిదిద్దాలి గాంధీజీ చెప్పిన మాట...

▶▶దేశములో మహిళ అర్ధరాత్రి ఎలాంటి భయం లేకుండా రోడ్డుపై స్వేచ్ఛగా నడిచి నప్పుడే దేశానికి...

▶▶నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అన్నారు...



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 2న గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, మహిళలు, చిన్నారుల భద్రత, బాలల హక్కులు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ -- షేర్ ఎన్జీఓ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ తిరుపతి శాస్త్రాల మాట్లాడుతూ, గాంధీజీ కలలు కన్నా కలలు కలగానే మిగిలిపోతున్నాయి మహిళలు, బాలికలు అర్ధరాత్రి సమయంలోనూ ఎలాంటి భయం లేకుండా రోడ్లపై స్వేచ్ఛగా నడిచినప్పుడే దేశానికి నిజానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చినట్లు లెక్క అని అన్నారు. మహిళలు, చిన్నారులకు సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. బాల్యవివాహాలు లేని గ్రామంగా ఘన్పూర్‌ను తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని, ఇందుకోసం బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసి, బాల్యవివాహాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. బాలల హక్కుల పరిరక్షణకు గ్రామంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్కూరి రాధ శ్రీనివాస్ ఎంపీడీవో,శ్రీకాంత్,పంచాయతీ కార్యదర్శి శనిగరపు నవీన్,ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ , వాడు సభ్యులు తిక్కా సంపత్, అనిల్, దూడపాక గీత జె ఆర్ సి కమ్యూనిటీ సోషల్ మోబిలైజర్ ఆలూరి స్వప్న గ్రామస్తులు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గృహిణీలను రచ్చ కీడుస్తున్న రాజకీయం.

▶▶ఆర్యవైశ్యులను అసహ్యంగా మాట్లాడిన నాయకుడు.

▶▶ఓటమిని జీర్ణించుకోలేక సభ్యత సంస్కారం మరిచి రాజకీయాలు.



**కల్వకుర్తి, నేటిధాత్రి:** కల్వకుర్తి పట్టణంలో సభ్యత, సంస్కారం, మరచి కులము పేరుతో దూషిస్తూ సొంత పార్టీ నాయకుల గృహిణీలను రచ్చకీడుస్తు అసభ్య పదజాలంతోవిరుచుకుపడ్డారని ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు, మున్సిపల్ ఎన్నికలలో17 వ వార్డులో పోటీ చేసిన దాచేపల్లి శ్రీనివాసులు ఆరోపించారు. శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో ఆర్యవైశ్యులతో తదుపరి కార్యాచరణ పై సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ, వాట్సాప్ గ్రూప్ సోషల్ మీడియాలో తన కందిన వీడియో ను చూసి అసహనం వ్యక్తం చేస్తూ మున్సిపల్ ఎన్నికలలో ఓటమిపాలైన ఓ రాజకీయ నాయకుడు ఓ తల్లికి కొడుకుగా ఓ భార్యకు భర్తగా ఉండి ప్రత్యర్థుల తల్లిని, భార్యని అసభ్య పదజాలంతో కులం పేరుతో దూషించడం ఎంతవరకు సమంజసం అని శుక్రవారం ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మదమెక్కి ,నరం లేని నాలుకతో నీచపు రాజకీయాలు చేయడం మా వైశ్యులకు రాదని సేవా భావం మా రక్తంలోనే ఉందని అన్నారు గృహిణీలను రచ్చకీడుస్తు రాజకీయం చేయడం మాకు చేతకాక కాదని ప్రత్యర్థి తల్లి నైనా తల్లి భావనతోనే చూసే వ్యక్తిత్వం మాదని హితవు పలికారు. ప్రజలకు సేవ చేస్తే గెలుపు వెతుక్కుంటూ వస్తుందని అహంకారంతో నీచపు రాజకీయాలు చేస్తే జీవితంలో రాజకీయ సన్యాసం చేయాల్సి వస్తుందని కరుడుగట్టిన మహానేతలే ఎంతోమంది కనుమరుగయ్యారని సూచించారు. కులం పేరుతో దూషించిన నాయకుడి పై పట్టణపోలీస్ స్టేషన్లో, ఫిర్యాదు చేసితెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి రాజకీయ సన్యాసం చేపిస్తానని హెచ్చరించారు. అదేవిధంగా పార్టీ అగ్ర నేతలకు, మానవ హక్కుల సంఘానికి మహిళలను రచ్చకీడుస్తున్నందుకు మహిళ సంఘానికి, చదువుకున్న చదువు డిగ్రీ ని రద్దు చేపించే విధంగా లా హౌస్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన తదుపరి కార్యాచరణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షులు వాసశేఖర్ ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ, శాస్త్రి సేవలు చిరస్మరణీయం



నెక్కొండ, నేటిధాత్రి: గాంధీ జయంతి, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని నెక్కొండ తహసీల్దార్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ వేముల రాజ్‌కుమార్ మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ చూపిన అహింసా మార్గం, దేశ నిర్మాణంలో లాల్‌బహదూర్ శాస్త్రి అందించిన సేవలను స్మరించుకున్నారు. వారి ఆశయాలు, దేశం పట్ల చూపిన నిబద్ధత నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పల్లకొండ రవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్, జూనియర్ అసిస్టెంట్ శ్యామ్, ధరణి కంప్యూటర్ ఆపరేటర్ మణి, లాక సూరయ్య, కట్ట కంటి రాజేష్, ఒగ్గుల సుధాకర్, దుండి మధు, నవీన, యాక లక్ష్మి,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత కక్షలతో కళాశాల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా దుష్ప్రచారం

వరంగల్, నేటిధాత్రి: సి కె ఎం కళాశాలలో విద్యార్థినులపై లైంగిక వేధింపులు జరిగినట్లు వస్తున్న ఆరోపణలను కళాశాల ప్రిన్సిపాల్ ఖండించారు. ఈ ఆరోపణలకు సంబంధించి కళాశాలకు విచారణ కోసం వచ్చిన కమిటీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కమిటీ కళాశాలకు వచ్చిన విషయం వాస్తవమేనని, అయితే ఆ విచారణ అంశం వేరు అని తెలిపారు. కళాశాలలో పనిచేస్తున్న మహిళా లెక్చరర్లు, మహిళా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. కొందరు వ్యక్తిగత కక్షలతో కావాలనే కళాశాల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. దీంతో పాటు ఎన్సిసి లో పాటించే క్రమశిక్షణను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. సి కె ఎం కళాశాలలో విద్యార్థినులపై లైంగిక వేధింపులు జరిగినట్టు ఈరోజు ఓ పత్రికలో ప్రచురితమైన వార్తను కళాశాల ప్రిన్సిపాల్ ఖండించారు. కళాశాలలో మహిళా లెక్చరర్లు, మహిళా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేవని స్పష్టం చేశారు. ఆరోపణలకు సంబంధించి వాస్తవాలు ఏమిటనేది స్పష్టంగా తెలియాల్సి ఉందని, సంబంధిత అంశాలపై అధికారికంగా వెల్లడయ్యే వివరాల ఆధారంగానే విషయాన్ని పరిగణించాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

# గ్రామ సమగ్రాభివృద్దే ప్రధాన అజెండా



## సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

నడిగూడెం, నేటిధాత్రి: గ్రామ సమగ్రాభివృద్దే ప్రధాన అజెండాగా ముందుకు సాగుతున్నామని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పాలకవర్గ సభ్యులు,గ్రామ పెద్దలు అధికారులతో కలసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయుటకు పంచాయతీ పాలకవర్గం చేపడుతున్న పనులకు గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. గ్రామాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని అందుకు గ్రామంలో దాతలు సహకారం అవసరమని తెలిపారు. గ్రామాభివృద్ధిలో దాతలు భాగస్వాములు కావాలని కోరారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామాన్ని పూర్తిగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.ప్రతి గ్రామ సభకు గ్రామ పరిధిలో ఉన్న వివిధ శాఖల అధికారులు తప్పకుండా హాజరుకావాలని కోరారు.హాజరు కాని వారిపై పై అధికారులకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్,ఏపీఓ శ్రీనివాసరావు,పిఎసిఎస్ అసిస్టెంట్ రిజిస్టర్ పద్మజ, సీఈఓ కిరణ్ కుమార్,పల్లె దవఖాన డాక్టర్ హరినాథ్, ఏఈఓ వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి యలకా ఉమారాణి,వార్డు సభ్యులు దున్నా లింగయ్య,దున్నా మనిషా ప్రదీప్,మామిడి రామకృష్ణ, నాగారపు సరస్వతి రాము,బాణాల సతీష్ కుమార్,కాసాని శైలజ సతీష్, కాసాని మాధవి గోపినాద్,షేక్ నాజియా రియాజ్,గ్రామ పెద్దలు పందిరి వెంకటరెడ్డి,గుండు శీనివాస్,చిల్లంచల్ల సత్యనారాయణ,కాసాని వెంకన్న,పల్లపు శ్రీనివాస్,బెల్లంకొండ సత్యనారాయణ, లావూరి బాలాజీ,వందనపు సూరిబాబు,జలీల్,గుండు విజయ రామారావు,దున్నా అర్జున్,గుండు వెంకన్న,కాసాని శివకృష్ణ శ్రీరాముల శ్రీనివాస్,దేవరంగుల వీరన్న,గుంజా తిరుమలేష్, పందిటి నవీన్ కుమార్, కాసాని వెంకటేష్, ఏఎన్ఎం లు రాధా,సుజాత, అంగన్వాడీ టీచర్లు కవితా, స్వర్ణ కుమారి,కొండలమ్మ, శకుంతల,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ,ఆశా కార్యకర్తలు సునీత, సైదమ్మ, శ్రీలక్ష్మి,వివోలు లావణ్య,ఉమా,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# నేటి సమాజానికి గాంధీజి ఆదర్శం.



నడిగూడెం, నేటిధాత్రి: మండలంలోని నారాయణపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ అట్లూరి పుష్పావతి గ్రామ శాఖ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. గాంధీ జయంతి అక్టోబర్ 2 సందర్భంగా ప్రత్యేక గ్రామసభను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశంలో సర్పంచ్ పుష్పావతి, గ్రామ శాఖ అధ్యక్షులు నాగిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ గాంధీజీ నేటి సమాజానికి ఆదర్శప్రాయులని అతను అనుసరించిన అహింస, సత్యం, సత్యాగ్రహం వంటి మార్గాలు ఈ సమాజానికి మార్గ నిర్దేశం కల్పిస్తాయని తెలిపారు. ఆయన ఆదర్శాలను పాటిస్తూ నేటి యువత సమ సమాజ నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా విబిజి రాంజీ ఉపాధి హామీ పథకంలో ఉన్న 360 రకాల పనులను ప్రజలకు సూచించారు. నీటిపారుదల సంరక్షణ కు సంబంధించిన చెరువుల సంరక్షణ, సాగునీటి కాలువల నిర్మాణం, చెరువుల పూడికతీత, ఇంకుడు గుంతలు, క్యాటీల్ షీట్ షెడ్లు,మరుగు దొడ్ల నిర్మాణం వంటి అనేక రకాలైన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రత్యూష, వార్డు సభ్యులు, టిఆర్ఎస్ గ్రామ శాఖ నాగేందర్, బిజెపి గ్రామ శాఖ మూల బిక్షమ్మరెడ్డి, సంఘ బంధం అధ్యక్షురాలు, సంఘ బంధం సభ్యులు,ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి ఆదర్శప్రాయుడు జాతిపిత మహాత్మా గాంధీ

- పటాన్చెరు లో ఘనంగా గాంధీ మహాత్ముడి జయంతి వేడుకలు..
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పాటన్‌చేరు, నేటిధాత్రి: ప్రపంచానికిఆదర్శప్రాయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జయంతినిపురస్కరించుకొని పటాన్చెరు పట్టణంలోని గాంధీ థీమ్ పార్క్ లో గల మహాత్మా గాంధీ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సత్యం, అహింస పద్ధతుల ద్వారా దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చిన మహోన్నత నాయకుడు మాత్మ గాంధీ అని కొనియాడారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు. నేటి తరాలకు మహాత్మా గాంధీ చరితను తెలియజేసే విధంగా ప్రతి గ్రామపంచాయతీ ఆవరణలో విగ్రహాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన కూడళ్లలో సైతం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, వెంకటేష్, హమీద్, నాయకులు, పట్టణ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి..

- సంగారెడ్డి డీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ పర్స శ్యామ్ రావు..



పాటన్‌చేరు, నేటిధాత్రి: మహాత్మా గాంధీజీ చూపిన అహింస, సత్యం, శాంతి మార్గాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని సంగారెడ్డి జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా తెల్లాపూర్ డివిజన్ ఉస్మాన్ నగర్ వార్డు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరంలో మహాత్మా గాంధీజీ చేసిన సేవలు దేశ చరిత్రలోచిరస్మరణీయమని అన్నారు. సత్యం, అహింస అనే ఆయుధాలతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాండ్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు కావాలి రాములు, తలారి విష్ణు, అంతగిరిపల్లి శ్రీనివాస్, రాజు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువతకు బంగారు అవకాశం.. భూపాలపల్లిలో 20 వేల ఉద్యోగాలు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కృషితో మెగా జాబ్ మేళా : సద్వినియోగం చేసుకోవాలన్న జిల్లా కాంగ్రెస్ నాయకులునడిగోటి రాము...



మొగులపల్లి, నేటిధాత్రి: తెలంగాణలో నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం భారీ శుభవార్త అందించింది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవతో అక్టోబర్ 9న భూపాలపల్లి పుష్ప గ్రాండ్ లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. ఈ జాబ్ మేళాకు సంబంధించి జిల్లా కాంగ్రెస్ నాయకులు నడిగోటి రాము మాట్లాడుతూ.. యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న ఈ మేళాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 300 కంపెనీలు.. 20 వేల ఉద్యోగాలు.. ఈ మేళాకు 300కి పైగా ప్రముఖ కంపెనీలు వస్తున్నాయని, సుమారు 20 వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అర్హత ఉన్న అభ్యర్థులకు మేళా ప్రాంగణంలోనే ఇంటర్వ్యూలు, ఎంపికైన వారికి నియామక పత్రాల అందజేత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరవుతారని, గ్రామీణ యువతకు ఉచిత బస్సు, భోజన సౌకర్యం కల్పించడం హర్షణీయమని నడిగోటి రాము అన్నారు. యువతకు ఉపాధి.. తెలంగాణకు అభివృద్ధి అనే లక్ష్యంతో జరుగుతున్న ఈ మేళాలో 10వ తరగతి నుండి పీజీ, ఐటీఐ, బీటెక్ వరకు చదివిన వారు పాల్గొనాలని కోరారు.

# గుడిలో పనికిరాని ఎస్సీలు గుడికి ఎస్సీ భూమిని ఎలా వాడతారు

- ఎస్సీల భూమి... ఎవరి సొత్తు కాదు! వినియోగిస్తే చట్టబద్ధ సమాధానం చెప్పాలి.
- భూమి హక్కు ఎస్సీలది... వినియోగం మాత్రం ఇతరులదా? న్యాయం ఎక్కడ?"
- గుడి పేరుతో ఎస్సీ భూమి వినియోగం ఎందుకు? హక్కుదారులకు సమాధానం చెప్పాలి!"
- పవిత్రమైన దేవాలయం పేరుతోనైనా, హక్కుల భూమిని హక్కుదారుల అనుమతి లేకుండా వాడటం ఎలా?"
- ఎస్సీ భూమిపై ఎవరి పెత్తనం? హక్కుల పరిరక్షణకు అధికారులు స్పందించాలి.
- ఎస్సీ భూమి వినియోగంపై స్పష్టత ఇవ్వాలి... పత్రాలు బయటపెట్టాలి... నిజం ప్రజలకు తెలియాలి!"



కోదాడ, నేటిధాత్రి: కోదాడ మండలం గుడిబండ గ్రామంలో దళితులకు చెందిన భూమిని యరగాని గాంధీ కుమారుడైన యరగాని రామయ్య భూమిని కబ్జా చేసి ఆ భూమిని నేడు రామాలయానికి ఒక ఎకరం ఆంజనేయ స్వామి గుడికి ఒక ఎకరం ఇస్తానని తెలియడంతో ఎస్సీ కాలనీవాసుల విషయం తెలుసుకొని మాభూమిని కబ్జా చేసి ఎన్నాళ్లు అనుభవించి రేపు ఎప్పటికైనా ఎస్సీలకు భూమికి చెందిన ఆలోచనతోటి దేవాలయం పేరుతో భూమి కట్టబెట్టడం సరైనది కాదని పలువురు ఎస్సీలు పోతున్నారు. శుక్రవారం ఆ భూమి లో దళితుల ధర్నా చేసి ఆ భూమిలోకి ఎవరైనా వస్తే భారీ మూల్యం చెల్లించుకుంటారని ఎస్సీలు వాపోతున్నారు. దళితుల భూమిని దేవాలయానికి ధారా దత్తం చేయడానికి ఆయన ఎవరని పలువురు ప్రశ్నిస్తున్నారు. మా తాతలు ముత్తాతల నుండి ఈ కాలనీలోనే నివాసం ఉంటున్నాము. ఒక్కొక్క ఇంట్లో నాలుగైదు కుటుంబాల నివాసం ఉ ంటూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. కాలనీ వాసులు ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని మా భూమిని దేవాలయ కమిటీ వారు తీసుకోవద్దు ఒకవేళ మా మాటలను బేకాతర్ చేసి తీసుకుంటే ఇప్పటివరకు అన్నదమ్ములుగా కలిసి ఉన్న గ్రామం రెండుగా విచ్ఛిన్నమవుద్దని పలువురు పోతున్నారు. రాను రోజులలో రోడ్డుపై రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సోమపంగు శ్రీను, సురవరపు వంశీ, పులి పున్నయ్య, పులి తిరపయ్య, పులి బాబు, పులి శేఖర్, సోమపంగు గాంధీ తదితరులు పాల్గొనడం జరిగింది.

# టి యు డబ్ల్యూ జే ఐ జి యు ఆధ్వర్యంలో విలేకరుల నిరసన

## గాంధీ విగ్రహానికి వినతి పత్రం...



వనపర్తి, నేటిధాత్రి: వనపర్తి జిల్లా కేంద్రం టి యు డబ్ల్యూ జె ఐజేయు ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి విలేకరుల సమస్యల గురించి గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐ జే యు రాష్ట్ర నేత మధు గౌడ్ జిల్లా అధ్యక్షులు డి మాధవరావు విలేకరుల సంఘము నేతలు నాకొండ డి మన్యం తైలం అరుణ్ తరుణ్ కల్వరాల కొంత శీ రాజేందర్ పొలిశెట్టి సురేష్ వెంకట్ గౌడ్ నాగేంద్ర శీ రేవల్లి చిన్నంబాయి పెబ్బేరు మండలాల విలేకరులు రాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఐ జె యు విలేకరుల సంఘము జిల్లా అధ్యక్షులు డి మాధవరావు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో అక్రిడేషన్ కార్డులు విలేకర్లకు ఇప్పించామని చెప్పారు విలేకరులకు ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎలక్ట్రానిక్ మీడియా పత్రిక ల విలేకరులు పాల్గొన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం కలెక్టర్ కు వినతిపత్రం ఇస్తామని మాధవరావు చెప్పారు

# ప్రజారోగ్యానికి రాణా సేవలు అభినందనీయం

- హనుమకొండ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు...
- 5 వేల మంది రోగులకి పరీక్షలు.. మందుల పంపిణీ...
- దుగ్గొండిలో ఉచిత మెగా వైద్య శిబిరాలు...



దుగ్గొండి, నేటిధాత్రి: ప్రజాసేవే లక్ష్యంగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా జనతా ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి ప్రజారోగ్యానికి అందిస్తున్న నిస్వార్ధ సేవలు ఎంతో అభినందనీయమని హన్మకొండ మాజీ ఎమ్మెల్యే మారుతినేని ధర్మారావు కొనీయాడారు. శుక్రవారం నర్సంపేట



నియోజకవర్గంలోని దుగ్గొండి మండలం గిర్నిబావిలో గల కనిష్క ఫంక్షన్ హాల్ లో జనతా ట్రస్ట్ చైర్మన్,భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జనతా ట్రస్ట్, బంధన్ హాస్పిటల్స్ , హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం , 4వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డితో కలిసి హనుమకొండ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ సమాజంలో సేవ చేయాలనే దృక్పథంతో ముందుకు వస్తున్న యువకులందరికీ డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఒక ఆదర్శమని ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలనే గొప్ప సంకల్పంతో జనతా ట్రస్ట్ ద్వారా ఇలాంటి మెగా వైద్య శిబిరాలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. డబ్బు ఉన్నవారికి వైద్యం అందుతుంది కానీ, పేదవాడికి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా ఇంటి దగ్గరకే తీసుకురావడం అనేది నిజమైన సేవ అని జనతా ట్రస్ట్ సభ్యులను అభినందించారు. రాణా ప్రతాప్ రెడ్డి చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలు నర్సంపేట నర్సంపేట నియోజకవర్గానికే కాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాకే స్ఫూర్తిదాయకమని తెలిపారు,భవిష్యత్తులో జనతా ట్రస్ట్ మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, తమ మద్దతు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా మార్తినేని ధర్మారావు తెలియజేశారు.

**1178 మందికి కంటి పరీక్షలు....** ఈ శిబిరంలో శంకర కంటి ఆసుపత్రికి చెందిన నిపుణులైన వైద్యులచే దాదాపు 1178 మందిబి కంటి రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో కంటి శస్త్ర చికిత్స అవసరం ఉన్న 93 మందిని ఉచిత సర్జరీలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. వారందరికీ హైదరాబాద్ లోని శంకర కంటి ఆసుపత్రిలో పూర్తి ఉచితంగా ఆపరేషన్లు చేసి, మందులు కూడా ఉచితంగా అందజేస్తామని హాస్పిటల్ యాజమాన్యం తెలిపింది.



**900 మంది రోగాలకి నిపుణులైన వైద్యుల చే చికిత్సలు....** బంధన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో . ట్రామా , ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్ నుండి 12 మందిబి స్పెషలిస్ట్ డాక్టర్ల చే. 900 మందికిబి పైగా రోగులకు సేవలందించారు. జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, ఈఎన్టీ, పల్మనాలజీ, గైనకాలజీ, డెంటల్, జనరల్ సర్జరీ, పీడియాట్రిక్స్, క్రిటికల్ కేర్ విభాగాలలో ఉచితంగా చెకప్ చేసి, అందరికీ బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంతేకాకుండా బంధన్ హాస్పిటల్ కు వస్తే తమ ద్వారా అయ్యే అన్ని ఆపరేషన్లకు, చికిత్సలకు ప్రత్యేక రాయితీలు, ఆఫర్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనతా ట్రస్ట్ సభ్యులు, బంధన్, శంకర హాస్పిటల్ వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నవోదయ విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడిగింపు

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య...



మంచిర్యాల, నేటిధాత్రి: నవోదయ విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడిగింపు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ లో గల జవహర్ నవోదయ విద్యాలయంలో 2027--28 విద్యా సంవత్సరానికి 9వ తరగతి,11వ తరగతులలో ప్రవేశాల కోసం నిర్వహించనున్న లేటరల్ ఎంట్రీ సెలెక్షన్ టెస్ట్-2027కు సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణ గడువును ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఎటువంటి రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, 9వ తరగతి ప్రవేశాలకు https://cbseitms.nic.in/2026/nvsix_9, 11వ తరగతి ప్రవేశాలకు https://cbseitms.nic.in/2026/nvsxi_11 వెబ్ సైట్ల ద్వారా ఈ నెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఏప్రిల్ 10వ తేదీ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# గణపురం గీత సొసైటీలో నూతన సభ్యత్వాలు ఇవ్వాలి



గణపురం, నేటిధాత్రి: గణపురం మండల కేంద్రంలో అతిపెద్ద గౌడ సొసైటీ అయిన గణపురం గీత సహకార సంఘంలో తమకు నూతన సభ్యత్వాలకు అవకాశం కల్పించాలని గౌడ యువకులు శుక్రవారం ప్రధాని రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా సొసైటీ ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుండగా గౌడ యువకులు సమావేశం లో తమకు సంఘంలో సభ్యత్వాలు ఇవ్వాలని పెద్ద మనుషుల దృష్టికి తీసుకెళ్లారు. సభ్యత్వాల విషయమై పెద్ద మనుషుల నుండి సానుకూల స్పందన రాకపోవడంతో సమావేశ స్థలం నుండి నేరుగా ప్రధాన రహదారి వద్దకు చేరుకొని ఆందోళనకు దిగారు. తమకు వారసత్వ సభ్యత్వాలు ఇవ్వాలని గౌడ యువకులు అందరికీ సొసైటీలో అవకాశం కల్పించాలని ఈ సందర్భంగాహొ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు వందమందికి పైగా గౌడ యువకులు పాల్గొన్నారు.

# బాబురావు కుటుంబానికి కొండా సురేఖ పరామర్శ

## రూ.లక్ష ఆర్థిక సాయం అందజేత...



గీసుకొండ, నేటిధాత్రి: వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ పోతురాజుపల్లి మాజీ సర్పంచ్ మంద బాబురావు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొండా సురేఖ శుక్రవారం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం బాబురావు కుటుంబస భ్యులను పరామర్శించి ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు ఆమె వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు నవీన్‌రాజు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, కొమ్ముల కిషోర్, డోల చిన్ని తదితరులు ఉన్నారు.

FOLLOW US neti_dhatri | WATCH US Netidhatri TV | FOLLOW US netidhatri | FOLLOW US Netidhatri News | 03-10-2026 | నేటిధాత్రి












ప్రభుత్వానికి 1200 కోట్ల నష్టం..
బడా మిల్లర్లకు 600 కోట్ల లాభం!
సన్నవడ్లు తీసుకున్నారు..దొడ్డు(కామన్) బియ్యం పెడుతున్నారు






## కన్నం చిన్నది..దోపిడీ పెద్దది? ఎపిసోడ్-2

# సన్న బియ్యం పథకానికి మిల్లర్లు సున్నం!?



### ప్రభుత్వ పథకానికే గండి కొట్టే కుట్ర కోణం!

### మిల్లర్ల అతి తెలివి తట్టుకోలేకపోతున్న ప్రభుత్వం.

### సన్న బియ్యం ప్రభుత్వానికి పెట్టే చోట దొడ్డు బియ్యం తెరమీదకి ఎందుకు వచ్చింది?

### ప్రభుత్వాన్ని నిండా ముంచేందుకు ప్రయత్నం!

### మిలర్ల దోపిడీ అంచనా వేయలేక పోతున్న వైనం!

### 16 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం కథ ఏమిటి?

### 75లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ ఏమైంది?

**హైదరాబాద్, నేటిధాత్రి:**

తొండ ముదిరితే ఊసర వెల్లి అవుతుందని చెబుతుంటారు. సరిగ్గా తెలంగాణలో మిల్లర్లు కూడా అలాగే మారుతున్నారు. కుక్క తోకను ఆడించాలి కాని తోకే కుక్కను ఆడించొద్దంటారు. ఇక్కడ అదే జరుగుతున్నట్లు కనిపిస్తోంది. ప్రభుత్వాన్ని ఆడిస్తామని చెప్పినట్లుగానే మిల్లర్లు చుక్కలు చూపించే స్ధాయికి చేరుకున్నారు. ప్రభుత్వం ఉదాసీనత మిల్లర్లకు వరంగా మారింది. అదికారుల లంచాలు మిల్లర్లకు వరంగా మారాయి. ఏకంగా రేవంత్ సర్కారు ఎంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకానికి తూట్లు పొడిచేలా మిల్లర్లు ఎత్తులు వేస్తున్నారు. ఇదంతా కళ్లకు కనిపిస్తున్నా అదికారులు చేష్టలుడిగి చూస్తున్నారు. వ్యవస్ధను కుప్పకూల్చే కుట్రలు చేస్తున్నా, అదికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ సన్న బియ్యం పథకాన్ని కూడా మీడియా ఆదాయ మార్గంగా మల్చుకునేదాకా చేరుకుంటున్నారు. మిల్లర్లు బియ్యం ఇయ్యకపోతే సన్నబియ్యం పథకం ఆగిపోయేలా చేసేలా చేయాలన్న పన్నాగం పన్నుతున్నారు. ప్రభుత్వానికి సవాళు విసిరిన మిల్లర్లు ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ఊహలకందని ఎత్తులు వేస్తున్నారు.ప్రభుత్వ పదకమే ఆగిపోయేలా చేయాలని చూస్తున్నారు. ఆది నుంచి నేటిధాత్రి హెచ్చరిస్తూనే వుంది. మిల్లర్లు వేస్తున్న ఒక్కో అడుగును పసిగట్టి ప్రభుత్వానికి తెలియజేస్తూనే వున్నది. అయినా అధికారులు కుంభకర్ణ నిద్ర నిస్తున్నారు. లంచాలకుబాగా అలవాటు పడ్డారు. ప్రభుత్వం అబాసు పాలు కావడానికి అదికారులు కూడా మిల్లర్లకు తోడుగా నిలుస్తున్నట్లున్నారు. గత పన్నెండేళ్ల కాలంగా మిల్లర్లు మింగాల్సిదంతా మింగుతున్నారు. లెక్క పత్రం లేకుండా కోట్లు కూడబెట్టుకున్నారు. ప్రభుత్వం వడ్లు ఇవ్వడం మిల్లర్లు అమ్ముకొని సొమ్ము చేసుకోవడం జరుగుతూనే వుంది. ప్రభుత్వానికి పావలా చెల్లించి, బారాణ జేబులో వేసుకుంటూనే వున్నారు. ఇక ఇప్పుడు రూపాయికి రూపాయిన్నర ఎలా సంపాదించాలన్న ఆలోచన చేశారు. మిల్లర్ల నుంచి బకాయిలు వసూలు చేయాలనుకుంటే ప్రభుత్వానికే చుక్కలు చూపి స్తున్నారు. మిల్లుల మీద ఫిజికల్ వెరిఫికేషన్ వద్దని మిల్లర్లు వారిస్తూ వచ్చారు. ప్రభుత్వానికే అల్టిమేటమ్ జారీ చేసే దాకా వచ్చారు. ఏకంగా మిల్లులను మూసేస్తామని బ్లాక్ మెయిల్ చేస్తూ వచ్చారు. ప్రభుత్వం కాస్తా దిగి వచ్చే సరికి మొత్తం వ్యవస్ధనే గుప్పిట్లో పెట్టుకునేందుకు మిలర్లు సిద్దమయ్యారు. ఈ సంగతి ప్రభుత్వ పెద్దలకు అర్ధం కావడం లేదా? అదికారులు పట్టించుకోవడం లేదా? అనేది కూడ తేలాలి. ఎందుకంటే ప్రభుత్వం మిల్లర్ల మీద దాడులు చేయాలి, ఫిజికల్ వెరిఫికేషన్ చేస్తున్న సమయంలో మిల్లర్లంతా ఒక్కటయ్యారు. మిల్లర్ల నాయకులంతా కలసి తమ వద్ద 75లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వుందని చెప్పారు. ఆ ధాన్యాన్ని బియ్యం చేస్తే కనీసం 60లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం వస్తుంది.కాని ఆ బియ్యం ఇంకా ప్రభుత్వానికి ఇవ్వలేదు. ఇప్పుడు ఆ ముచ్చటే మాట్లాడడం లేదు. అదికారులు గుర్తు చేయడం లేదు. ఇటీవల ప్రభుత్వం ఎఫ్‌సిఐ 16లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కొనుగోలు చేయాలని కోరడం జరిగింది. మిల్లర్ల నుంచి సేకరించి ఆ బియ్యం ఇవ్వాలనుకున్నది. అయితే మిల్లర్లు ఇక్కడ మరో తిరకాసు పెట్టారు. ఎఫ్‌సిఐకి సన్నబియ్యం, దొడ్డు బియ్యం అనే తేడా చూడదు. అందువల్ల తాము దొడ్డు బియ్యం ఇస్తామని అందుకు ప్రభుత్వం నుంచి జీవో జారీ చేయాలని మిల్లర్లు కోరారు. ప్రభుత్వం అంగీకరించింది. కాని దాని వెనుకు మిల్లర్ల ఆలోచన పసిగట్టలేకపోయింది. దేశ వ్యాప్తంగా విచ్చన వాతావరణ పరిస్దితుల మూలంగా ఈసారి గణనీయంగా వరి సాగు దిగుబడి తగ్గే ప్రమాదం వుంది. ప్రజలు ఎక్కువగా సన్న బియ్యానికి అలవాటు పడ్డారు.ఇప్పుడు భహిరంగ మార్కెట్‌లో సన్న బియ్యం ధరలు విపరీతం పెరిగాయి. దాంతో మిల్లర్ల వద్దు వున్న 75లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యాన్ని బియ్యం చేసి అమ్ముకునే ందుకు ఎత్తులు వేశారు. ఈ విషయం ప్రభుత్వం గమనించలేదు. పదహారు లక్షల మెట్రిక్ టన్నులు మాత్రవే తీసుకునేందుకు ప్రభుత్వం అంగీకరించింది. అందులోనూ దొడ్డు బియ్యం అయినా సరే అని ఒప్పుకున్నది. దాంతో మిల్లర్లు ఇతర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున దొడ్డు బియ్యం సాదారణ రకం కొనుగోలు చేశారు. ఆ బియ్యం ప్రభుత్వానికి పెట్టేందుకు సిద్దమయ్యారు. ఇక వారి వద్ద నున్న సన్న బియ్యం మార్కెట్‌లో అమ్మకానికి సిద్దం చేసుకుంటున్నారు.అయితే తెలంగాణలో రేవంత్ సర్కారు సన్న బియ్యం పథకం అమలు చేస్తోంది. ఈసారి గత రెండు సంవత్సరాలలో వచ్చినంత వరి దిగుబడి లేదు. ప్రభుత్వమే వరి పంట ఎక్కువగా వెయ్యొద్దని సచిందింది.దాంతో రైతులు కూడా నీళ్లు అందకపోవడంతో వరి సాగు తగ్గించారు. దాంతో సుమారు 40శాతానికి పైగా వరి సాగు తగ్గినట్లు కనిపిస్తోంది. ఇప్పుడిప్పుడే తెలంగాణలో వరికోతలు మొదలాయ్యాయి. కొన్ని జిల్లాల్లో ఇంకా కోతకు కూడా వరి రాలేదు. కాని మిల్లర్లు రైతుల వద్దకు వాలిపోతున్నారు. రైతులకు ముందే డబ్బులు చెల్లిస్తున్నారు. పచ్చి ధాన్యమైనా సరే తీసుకుంటామని రైతులతో బేరం కుదుర్చుకున్నారు. రైతులు కోసిన వరిని కోసినట్లే మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారు. ఓ వైపు సన్న బియ్యం ధర వందకు చేరుకునేలా వుంది. ఇప్పటికే 80రూపాయలకు చేరుకున్నట్లు కూడా వార్తలు వస్తున్నాయి. రబీ సీజన్‌లో ఖరీప్ కంటే చాలా తక్కువ వరి వస్తుంది? అం తో ఇంతో నీళ్లు అందే అవకాశం వున్నఖరీఫ్‌లోనే వరి సాగు తక్కువైంది. కొన్ని ప్రాంతాలలో వరి ఎండిపోయింది. వరి చేతికొచ్చే సమయానికే మిల్లర్లు వాలిపోతున్నారు. రికార్డు ధరలు చెల్లించి సన్న ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. ఇలా మిల్లర్లే రైతుల నుంచి నేరుగా ధాన్యం కొనగోలు చేసి సన్నబియ్యం పెద్దఎత్తున స్టోరేజ్ చేసుకునేందుకు ప్లాన్ చేస్తున్నారు. ప్రజలకు రేషన్ కార్డుల ద్వారా ఇస్తున్న సన్న బియ్యానికి కొరత వచ్చే దాకా ఆ బియ్యాన్ని మిల్లర్లు కాపాడుకుంటారు. తీరా ప్రభుత్వానికి అవసరమైనప్పుడు మార్కెట్ రేటుకు అమ్ముకునేందుకు పథకం రచించారు. ఇటు ప్రజలైనా , అటు ప్రభుత్వమైనా సరే మిల్లర్లు చెప్పిన ధరకు బియ్యం కొనుగోలు చేసుకోవాల్సిందే!! అందుకే మిల్లర్లు ముందు ముందుగానే వడ్లు కొంటున్నారు. ప్రభుత్వం ఈసారి వడ్లు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదన్న ఆలోచనలో అధికారులున్నారు. కాని మిల్లర్లు ఏకంగా ప్రభుత్వ పథకానికే ఎసరు పెట్టారు. మిల్లర్ల నుంచి భవిష్యత్తులో ప్రభుత్వం సన్న బియ్యం కొనుగోలు చేసే పరిస్దితి వచ్చేలా మిల్లర్లు తమ వ్యాపార తెలివి తేటలను చూపించేందుకు పథకం




రచించారు. ఇలాగే ఎల్‌నినో ఓ రెండు సంవత్సరాలు కొనసాగితే, ప్రభుత్వం వద్ద బియ్యం లేకుండాపోతాయి. బియ్యం పథకం కేంద్రానిదే అయినా సన్న బియ్యం పథకం రాష్ట్ర ప్రభుత్వానిది. ఎట్టి పరిస్దితుల్లో ప్రభుత్వం ప్రజలకు సన్న బియ్యం ఇవ్వాల్సిందే. లేకుంటే ప్రతిపక్షాల ముందు విమర్శలు ఎదుర్కొవాల్సిందే. ప్రజలకు సమాధానంచెప్పుకోవాల్సి వస్తుంది. ప్రభుత్వం ఇచ్చిన వడ్లు లేకపోవడం వల్ల మిల్లర్లు అడిగినంత ధరకు, ఇచ్చిన సన్న బియ్యం ఎలా వున్నా ప్రభుత్వం కొనుగోలు చేయాల్సి వస్తుంది. అప్పుడు మిల్లర్లదే పై చేయి అవుతుంది. ప్రభుత్వం ప్రజలకిచ్చే సన్న బియ్యం మేమిస్తేగాని పాలకులు పథకం అమలు చేయలేరనే స్ధితికి తీసుకొచ్చేలా మిల్లర్లు పావులు కదుపుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవకపోతే మొదటి కే మోసం వస్తుంది. సన్నబియ్యం పథకం అమలు చేయలేక చేతులెత్తాల్సి వస్తుంది. మిల్లర్లు ఆడించినట్లు ఆడాల్సి వస్తుంది. సన్న బియ్యం పథకం మీద నీలి నీడలు కమ్మే ప్రమాదం వుంది. అదికారులు మేలుకుంటారో, ప్రభుత్వ పెద్దలు తేరుకుంటారో గాని, ఎల్‌నినో కంటే మిల్లర్లు ప్రమాదరకమని గుర్తిస్తే గాని గండం సమస్యను బైట పడేయలేరు. మిల్లర్లు ఆడించే స్ధాయికి చేరుకుంటే ఏ ప్రభుత్వం ఏమీ చేయలేదు. మిల్లర్ల ఆగడాలు అరికట్టలేరు. ఇప్పుడు సాగిస్తున్న అక్రమ సంపాదనకు నాలుగింతల లాభార్జనకు మిల్లర్లు చేరుకుంటారు. ప్రభుత్వాన్ని శాసించే స్దాయికి ఎదుగుతారు. ఇది వ్యవస్ధకు మంచిదికాదు.




**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999